# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 30, మే 2025 | 16 పేజీలు


## రామప్పను సందర్శించిన మాల్దీవులు



2లో..



### నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు

# కఠిన చర్యలు..

వివరాలు2లో..

- ధాన్యం సేకరణలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం..
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..
- కలెక్టర్లతో సమీక్షించిన మంత్రి పొంగులేటి, మంత్రి కొండా సురేఖ

నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్రనాయక్, ఏసీపీ పందిరి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.













# నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు

హనుమకొండ బ్యూరో, మే 29 ప్రభాత వార్త

నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని అన్నారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 85!! ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిర్ణీత గడువుని నిర్ణయించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు. జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను సంబంధిత ఎమ్మెల్యేలకు కలెక్టర్లు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులకు ఏజ్ లిమిట్ లేదని పేర్కొన్నారు. అత్యంత నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు. ఈ సంవత్సరంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఎవరైన ఉన్నట్లయితే వచ్చే ఏడాది వారు కట్టుకునే విధంగా కలెక్టర్లు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాలన్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. గత పదేళ్లుగా ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిరక్ష ్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం



కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిం దని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రైతులు, భూములు ఉన్న వారిని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రైతులను ఇబ్బందులను పెడితే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీ నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తు లను స్వీకరించాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించాల న్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉదయం జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించాలని, అదే రోజు మధ్యాహ్నం నియోజకవర్గ కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ

నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటుచేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ కు విత్తనాలు ఎరువులు తరలకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ క్రియాశీలకంగా పనిచేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ

హనుమకొండ జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాదాపుగా 40!! ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా జిల్లాకు ధాన్యం వచ్చిందన్నారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 933 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో నడికూడ మండలం ఎంపికైందని, ఆ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ

రబీ సీజన్ లో జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష ్యం కాగా, 187 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన వర్ధన్నపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ములుగు, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతికి సంబంధించిన వివరాలను సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నకిలి విత్తనాలు ఎరువుల నియంత్రణపై డీఎస్పీ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఉండాలన్నారు.

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ** నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో 95!! ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు.

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ** ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. తొమ్మిది రైస్ మిల్లులలో అవకతవకలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అవకతవకలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు చేపట్టాలన్నారు.

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ** ట్రక్ షీట్ సమస్య తన నియోజకవర్గంలోను ఉందని, రసీదులు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు.

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ** ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల పేర్ల జాబితాను కలెక్టర్ కు అందజేసినట్లు పేర్కొన్నారు. తన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు లేవని, వారికి అర్హతలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అందజేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు సూచించారు.

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాదా బైనామా అంశం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఎంతోమంది సాదా బైనామా ద్వారా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన మాల్దీవులు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని గురువారం మాల్దీవులకు చెందిన అడిట్ అఫిషియల్స్ సందర్శించారు. ఎన్ఐఆర్డి హైదరాబాద్లో శిక్షణ పోందుతున్న వారు శిక్షణలో భాగంగా రామప్ప దేవాలయంను సందర్శించగా వారికి ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. రామప్ప ఆలయం అద్భుతమని, శిల్పాలు అందంగా చెక్కబడిందని కొనియాడారు. అనంతరం రామప సరస్సు ను సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎన్ ఐ ఆర్ డి ట్రైనింగ్ మేనేజర్ లు శిరిష, అరుణ్ రాజు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కన్సల్టెంట్ లు ఉపేందర్, రాజేందర్, వరంగల్ డీఆర్డిఏ అధికారి సురేష్, ఎన్ ఐ ఆర్ డి శేఖర్, తదితరులు ఉన్నారు.



## నూతన తహసిల్దార్ కు సన్మానం

*గూడూరు, మే 29, ప్రభాతవార్త*

గూడూరు తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిమ్మతోట నాగభవానిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రభుత్వ పథకాల సక్రమ అమలుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్, టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్యతో పాటు తంగళ్ళపల్లి సునీల్, పేరాల సురేందర్, చాంద్ పాషా, నాగేల్లి వీరస్వామి, తంగళ్ళపల్లి కృష్ణ. పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిరండి

*గూడూరు,మే29,ప్రభాతవార్త:*

ఈ నెల 31న హైద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్న తెలంగాణ



జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టుందరు పెద్దఎత్తున తరలిరావాలని సంఘం జిల్లా కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్ కోరారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రజతోత్సవ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వీరస్వామి, జర్నలిస్టులు ఎస్.కే యాకుబ్, కమటం సంతోష్, గడ్డల శ్రీనివాస్, మహేందర్, సంతోష్, రాజకుమార్, శ్రీను పాల్గొన్నారు.

## ఈనెల 31న ఛలో వరంగల్..

### - మందకృష్ణకు ఘనస్వాగతానికి తరలిరావాలి

*రఘునాథపల్లి, మే29 ప్రభాతవార్త:*

భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతులమీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణకు ఘనస్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్, అనుబంధసంఘాల శ్రేణులు జాతీయస్థాయిలో పెద్దఎత్తున ఉదయం 10గంటలకు వరంగల్ రైల్వేస్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ విభాగాల మండలస్థాయి సమావేశం నిర్వహిచారు.

ఈ సమావేశానికి ఎంఎస్పి రఘునాథపల్లి మండల అధ్యక్షులు సుంచు సురేందర్ అధ్యక్షత వహించగా వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూడు దశాబ్దాల అలుపెరుగని సామాజిక ఉద్యమ పోరాటాల ద్వారా మాదిగలే కాకుండా సబ్బండ వర్గాలకు న్యాయం చేసిన నాయకుడు తమ పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచి పలుఅనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ప్రజా నాయకుడు మందకృష్ణ మాదిగకి భారత అత్యున్నతమైన పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డు రావడం మాదిగలకే కాదు సబ్బండ వర్గాలకు గర్వకారణమన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించడంతో రిజర్వేషన్లు అనే నాణానికి ఒకవైపు బాబాసాహెబ్ అంబేద్కర్ అయితే మరొకవైపు



మందకృష్ణ మాదిగగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. మందకృష్ణ మాదిగ సామాజిక పోరాటాలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం మన జాతికి గర్వకారణమని, ఆ అవార్డు ను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ రైల్వేస్టేషన్ కు విచ్చేస్తున్న సందర్భంగా భారీఘన స్వాగతాన్ని పలికేందుకు ర్యాలీని నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీ విజయవంతం కోసం ప్రతి గ్రామంనుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని తరలిరావాలని కోరారు. ర్యాలీఅనంతరం కాళోజీ కళాక్షేత్రం వరంగల్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని, ఈ సమావేశంలో మందకృష్ణ పాల్గొని సందేశమిస్తారని తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఇనుముల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసారాజశేఖర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సరుకులు అందచేయాలి

### - ఎమ్మార్వో రామానుజాచార్యులు

*నర్మెట, మే29 ప్రభాతవార్త:*

ప్రభుత్వం మూడు మాసాలకు సంబంధించిన సరుకులను ఒకేసారి లబ్ధిదారులకు అందజేయాలని చేయాలని నిర్ణయించినందున డీలర్లు ఆదిశగా సకాలంలో పంపిణీ చేయాలని తాసిల్దార్ కెవి రామానుజాచార్యులు



అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వారికి పలు సూచనలు చేశారు. సన్న బియ్యంతో పాటుగా ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులను పక్కదారి పట్టనీయకుండా లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందించాలని ఆయన ఆదేశించారు. డీలర్లు అవకతవకలకు పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జూన్, జూలై, ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ బియ్యంను జూన్ 30వ తారీఖు వరకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కురికాల వేణు ఆర్ఐ సాయిబాబా సీనియర్ అసిస్టెంట్ కె యాదయ్య డీలర్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో పద్మశ్రీ మందకృష్ణకు ఘనసన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 29 ప్రభాతవార్త :*

న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం



పొందిన మందకృష్ణ మాదిగను గురువారం ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ వద్ద అఖిలభారత వర్సిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు డా.పుల్లా శ్రీనివాస్ గురువారం ఘనంగా సన్మానించారు. పద్మశ్రీ పొందిన మందకృష్ణకు అభినందనలు తెలియచేశారు. కృష్ణ మాదిగ పొందిన పద్మశ్రీ పురస్కారం యావత్ మాదిగ జాతికి గర్వకారణం అని అభివర్ణించారు.

## నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వ్యక్తులుచే బైక్ దొంగతనం.

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని దామెర గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీపతి శ్రీనివాస్ కు సంబంధించిన హీరో గ్లామర్ ఏపి 15 బి ఎన్ 6721 గల బైక్ ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి నట్లు శ్రీనివాస్ మీడియా కు వివరించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్టి ముందు ఎప్పటి లాగానే బైకును యధావిధిగా అదే ప్లేస్ లో స్టాండ్ చెయ్యగా తెల్లవారి జామున సుమారు మూడు గంటల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించి ఉంటారని వారు తెలిపారు ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపారు దామెరలో గత నాలుగు రోజుల నుండి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు... నా బైక్ తో పాటు రెండు ఆటో లను ఎత్తుకుపోవడానికి ప్రయత్నిచాగా ఆటోలు స్టార్ట్ కాక నా బైకు నీ దొంగలు ఎత్తుకుపోయారని ఈ సందర్భంగా అన్నారు ....... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...... ప్రొవిజనల్ ఎస్సై సుజిత్..వారు మాట్లాడుతూ దొంగలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు ఫిర్యాదు ఆధారంగా దామెర గ్రామంలో దొంగ ల ను సీసీ కెమారల ఆధారంగా త్వరలో పట్టుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.....

## ధాన్యం కొనుగోలుకేంద్రంపరిశీలించిన కలెక్టర్

*రఘునాథపల్లి, మే 29 ప్రభాతవార్త :*

అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం రాసులపై తగిన



జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సూచించారు. గురువారంలోని రఘునాథపల్లి, కంచనపల్లి గ్రామంలోని ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద నెలకొన్న ట్రాన్స్ పోర్ట్ వంటి పలు సమస్యలపై ఆరా తీశారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో ధ్యానం కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మోసిన్ ముజేతబ ఏపీఎం సారయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాలుష్య నియంత్రణమండలి సభ్యులుగా ఆచార్య గాదె దయాకర్

*ఎడ్యుకేషన్ కేయూ, మే 29 ప్రభాతవార్త :*

రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అప్పీలేట్ అథారిటీ సభ్యులుగా కేయూ కెమిస్ట్రీ విభాగం రిటైర్డు ప్రొఫెసర్ గాదె దయాకర్ నియామితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్ళపాటు పదవీలో కొనసాగుతారు. పరిశ్రమలు నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాల్లో వాటిపై చర్యలు తీసుకునే అధికారం పీసీబీకి ఉంటుంది. ఉల్లంఘనల స్థాయి తీవ్రత ఆధారంగా సూచనలు, షరతులు, పరిశ్రమ మూసివేత వంటి చర్యలు తీసుకుంటుంది. పీసీబీ నిర్ణయాలు, ఆదేశాలపై అభ్యంతరాలుంటే అప్పిలేట్ అథారిటీని ఆశ్రయించవచ్చు. రాష్ట్ర కాలుష్య నియం త్రణ మండలి అప్పీలేట్ అథారిటీ చైర్మన్గా జస్టిస్ సాంబశివరావు నాయుడు నియామితులు కాగా, సభ్యులుగా ప్రొఫెసర్ గాదె దయాకర్ను నియామించారు. ప్రొఫెసర్ గాదె దయాకర్ వరంగల్ ధర్మారంలో జన్మించారు. హనుమకొండలో స్థిరపడ్డారు. వర్సిటీలో సుదీర్ఘకాలం ప్రొఫెసర్గా విధులు నిర్వహించారు. వర్సిటీ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. వర్సిటీ అధనపు పరీక్షల నియంత్రణాధికారిగా, ప్రతిష్టాత్మకమైన సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. వర్సిటీ డెవలప్మెంట్ అధికారిగా పనిచేశారు. కెమిస్ట్రీ విభాగాధిపతిగా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్గా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అప్పీలేట్



అథారిటీగా సభ్యులుగా నియామితులయిన ప్రొఫెసర్ గాదె దయాకర్ను వర్సిటీ ప్రొఫెసర్లు, ప్రజా సంఘాల నేతలు, విద్యార్థి నేతలు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, రేవూరి ప్రకాశ్రెడ్డి, గండ్ర సత్యనారాయణలకు దయాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కాటారం వార్త

## గోవుల అక్రమ రవాణాను సహించేది లేదు

### బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్

*మహాముత్తారం, మే 29, ప్రభాతవార్త*



హిందువులు దైవంగా భావించే గోమాతని అక్రమంగా రవాణా చేసి, వాటిని బలి చేస్తే ఊరుకునేది లేదు అని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ అన్నారు. బుధవారం రాత్రి 1 గంట సమయంలో అశోక్ లీ ల్యాండ్ అనే వాహనం ద్వారా 5 ఆవులను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తుండగా కొర్లకుంట గ్రామం వద్ద అడ్డుకున్నట్లు పూర్ణచందర్ తెలిపారు. విషయం మహాము త్తారం ఎస్సైకి సమాచారం ఇవ్వగా వారు పోలీస్ సిబ్బందిని పంపించి పోలీస్ స్టేషన్ కి తరలించారన్నారు. గురువారం ఉదయం వారి మీద కేసు నమోదు చేసి, రాంపూర్ గోశాలకి తరలించడం జరిగిందన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*కాటారం, మే 29, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రమైన బొమ్మన వాడకు చెందిన బొమ్మన బాపురెడ్డి(48) విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సెల్ ఫోన్ ఛార్జింగ్ పెడుతున్న క్రమంలో చార్జర్ గడ్డ యొక్క పిన్నుల మధ్యన వేలు తగిలి విద్యుత్ షాక్ కు గురైనట్లు తెలిపారు. దీంతో ఇంట్లో పెద్ద శబ్దాలు రావడంతో బాపురెడ్డి కుమారుడు గమనించి కరెంటు మెయిన్ బంద్ చేసినట్లు తెలిపారు. ఇంటి పక్కనే ఉన్న వారిని పిలిపించి వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి విషయం తెలుపడంతో అందులో బాపురెడ్డిని తీసుకొని భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో బుధవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య బొమ్మన లక్షి ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

## ధాన్యం....ధైన్యం.

### మిల్లర్ల "పచ్చి" మోసం

### పచ్చి వడ్లను తక్కువ ధరకు కొనుగోలు...

### అధికారుల పర్యవేక్షణ లోపం... మిల్లర్ల ఇష్టారాజ్యం.

*చిట్యాల, మే 29 ప్రభాతవార్త :*

దేశానికి వెన్నుముక రైతులు అనేది ఒకనాటి నానూటి... అందుకు భిన్నంగా రైతన్నల పరిస్థితి నేడు దయానియంగా తయారైంది.. ప్రస్తుత సమయంలో వ్యాపారస్తుల నుండి మొదలుకొని నిలువునా దోపిడీ గురవుతూనే ఉన్నారు. దోపిడి కి అశువుగా రైతన్నల దుస్థితి మారిపోయి చరిత్ర సిగ్గుపడే దీనస్థితికి దిగజారాడు. ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందక రైతన్నలు అల్లాడిపోతున్నారు. పాదు ....పాదుకు ప్రాణాలను నాటి, విత్తనాల నుండి మొదలుకొని , ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ల మోసాలను అధిగమిస్తూ... అన్ని కాలాలకు మోసి పంటలను ఉత్పత్తి చేస్తాడు. మండలంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో 7 సెంటర్లను ఏర్పాటు అందుకు తండా, వెంచరామి, జడలు పేట, దూతుపల్లి, ఓ డితల, చల్లగరిగా, గిద్దె ముత్తారం, ఐకెపి ఆధ్వర్యంలో మూడు సెంటర్లు ఉండగా నవాబుపేట, చిట్యాల, నైన్ పాక, గ్రామాలలో ఏర్పాటు మ్యాక్స్ ఆధ్వర్యంలో చల్లగరిగ లో నిర్వహిస్తున్నారు.చివరికి మార్కెట్ లో సైతం మోసపోవడం తప్పడం లేదు. మార్కెట్ కు వెళ్లిన రైతన్నలకు తేమ, స్వచ్ఛత సాకుతో కో తల కు గురవుతున్నారు. మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యం వర్షాలకు తడిసి ముద్దవుతుంది. ఇలాంటి సంఘటన ల నేపథ్యంలో మిల్లర్ లు రైతన్నలను అసువులుగా వాడుకొని అతి తక్కువ ధర కు పచ్చి ధాన్యాన్ని కొనడం మొదలుపెట్టారు. రైతన్నలను నిలువునాదోచి పచ్చి మూసాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా రైతన్నలు మిల్లర్ల ఉచ్చుకు గురై నిలువెల్లా మోసపోతున్నారు. అధికారులు స్పందించి మిల్లర్ల మోసాల నుండి రైతులను కాపాడి, వారి ఆగడాలను అరికట్టాలని మండల ప్రజలు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులను విక్రయించాలి

### జిల్లా టెక్నికల్ పిడిఏ బాబురావు

*కాటారం, మే 29, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎరువుల వ్యాపారస్తులు ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులను విక్రయించాలని భూపాలపల్లి జిల్లా టెక్నికల్ ఏడిఏ బాబురావు తెలిపారు. ఈపాస్ మిషన్లో న్యూ సాఫ్ట్వేర్ అప్డేటెడ్ కార్యక్రమాన్ని గురువారం కాటారం రైతు వేదిక కార్యాలయంలో ప్రారంభించారు. వ్యవసాయ శాఖ డివిజన్లోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్రావు, పలిమెల మండలాలకు చెందిన ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. చెరువుల విక్రయాలను ఆధార్ బయోమెట్రిక్ అనుసంధానంగా అప్డేటెడ్ న్యూ వెర్షన్ సాఫ్ట్వేర్ను డీలర్లు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. పాత ఈ పాస్ మిషన్లు కలిగిన డీలర్లకు కొత్త మిషన్లు సంబంధిత కంపెనీలు ఇస్తున్నట్లు ఏడిఏ బాబురావు తెలిపారు. జిల్లాలో



335 మంది ఎరువుల వ్యాపారస్తులకు 315 మంది ఈ పాస్ మిషన్లు కలిగి ఉన్నార న్నారు. మొబైల్ ద్వారా సాఫ్ట్వేర్ చేస్తున్న డీలర్లకు కొత్త మిషన్లు ఇస్తామన్నారు భూపాలపల్లి వ్యవసాయ శాఖ డివిజన్లో బుధవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా శుక్రవారం వరకు డీలర్లందరూ తప్పకుండా సాఫ్ట్వేర్ను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెంట్ శ్రీనివాస్, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, కాటారం ఏఓ పూర్ణిమ, మహా ముత్తారం ఏ ఓ అనూష, మహాదేవపూర్ ఏవో సుప్రజ్యోతి, ఆర్ సిఎఫ్ ప్రతినిధులు, ఏఈఓ లు రాజన్న, అస్మా, కాటారం మండల ఎరువుల అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల శేఖర్, ప్రధాన కార్యదర్శి జక్కు ఐలయ్య, కోశాధికారి బచ్చు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు అల్లాడి చంద్రమోళి, దోమ భాస్కర్, మలహార్ మండల శాఖ అధ్యక్షులు సాగర్ రావు, కోశాధికారి అల్లాడి సురేష్, మహాముత్తారం మండల అసోసియేషన్ అధ్యక్షుడు గట్టు సమ్మయ్య, వివిధ గ్రామాలకు చెందిన ఎరువుల దుకాణదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్ష పదవి ఎవరికో...?!

### కాంగ్రెస్ పార్టీ నాయకునికా...?

### సత్తన్న అనునయునికా...?

### ఎవరికిస్తే పార్టీకి లాభం

### జరుగుతుంది..

### రేగొండ గ్రామ కమిటీ

### అధ్యక్ష పదవి పై ఉత్కంఠ

*రేగొండ ప్రభాతవార్త:*

కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష పదవి పై పోటీ నెలకొంది. నేనంటే నేను అంటూ, నాకే పదవి దక్కాలంటు పోటా పోటీగా నాయకులు అధ్యక్ష పదవిపై కన్నేశారు. ఇప్పటికే ఉమ్మడి రేగొండ మండలంలో ఇన్చార్జీలు గ్రామ కమిటీలను పూర్తి చేశారు. ఒక రేగొండ గ్రామ కమిటీ తప్ప మిగతావన్నీ పూర్తయినట్లు తెలిసింది. మండల కేంద్రం కావడంతో ఇక్కడ పోటీ బాగానే నెలకొంది. కాగా ఒకవైపు మొదటినుండి కాంగ్రెస్ లో పని చేసిన వ్యక్తులకు కాకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనుచరులకే గ్రామ కమిటీలు దక్కుతున్నాయని ఆరోపణలు మండలంలో బలంగానే వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండ గా మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్లుగా కాంగ్రెస్ లో పనిచేస్తున్న ఓ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి తను ఏ ఎన్నికల్లో పాల్గొనలేనని నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారని గ్రామ కమిటీ అధ్యక్ష పదవి ఇస్తే నేను పని చేస్తానని చెబుతున్నారని తెలిసింది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు వర్గానికి చెందిన ఓ ఎస్ సి సామాజిక వర్గం నాయకులు, మరొకరు రెడ్డి సామాజిక వర్గం నికి చెందిన నాయకులు తమకే ఆ పదవి కావాలని ఎమ్మెల్యే దగ్గర విన్నవించుకున్నట్లు తెలిసింది. కాగా ఇన్చార్జీలు, రేగొండ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు వర్గీయులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే అనునయునికే పదవి కట్టబెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తుంది.

**కార్యకర్తలకు సమాచారం ఏది...?!**

భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీలో అనేక మార్పులు జరిగాయ అనేది తెలిసిందే. ఒకప్పుడు మాజీ గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ లో కొనసాగే వారు. గండ్ర వెంకట రమణారెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సారాధ్యంలో ఇండిపెండెంట్ గా ఉన్న గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఆయన వెంట ఆయన అనుచరులు, టిడిపి నాయకులు అనేకమంది కాంగ్రెస్ లో చేరారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వాన్ని కానీ, గ్రామ నాయకత్వాన్ని గాని మార్చలేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏలాంటి మార్పులు చేర్పులు చేయలేదు. అయితే ఇప్పటివరకు ఉన్న గ్రామ కమిటీ అధ్యక్షులు గాని, మండల కమిటీ అధ్యక్షులు గాని పాత కొత్త నాయకులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కార్యక్రమాలకు, పార్టీ కార్యక్రమాలకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని అనేక ఆరోపణలు ఉన్నాయి. సమాచారం ఇవ్వడం లేదని పలుమార్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విన్నవించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని పలువురు చెప్తున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు అంటే ప్రతి కార్యకర్తకు ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేసి ఎమ్మెల్యే దగ్గరికి చేర్చాల్సిన అవసరం ఉంటుంది. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేర్చే విధంగా ఉండాల్సి ఉంటుంది. ఆర్థికంగా కూడా కొంత ఖర్చులకు వెనుకాడకుండా కార్యకర్తలను కాపాడుకోవాల్సి న బాధ్యత ఉంటుంది. కానీ ఇప్పటివరకు ఇలా జరగలేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏదైనా సమావేశం జరిగితే కనీసం చాయ్, బిస్కెట్లు తెప్పించే నాధుడే లేడని వాపోతున్నారు.

**రేగొండలో కాంగ్రెస్ పార్టీ బలం ఎంత...!?**

రేగొండ మండల కేంద్రంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఉన్నప్పుడు పార్టీ బలహీనంగా ఉండేది. కార్యకర్తలు ఉన్నప్పటికీ నేతలు లేకపోవడంతో, కార్యకర్తలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో విఫలమయ్యేవారు. మొదటి నుండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీకి నేతలు బలంగా ఉండేవారు. దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంట అప్పటి కాంగ్రెస్ నాయకులు, బలంగా ఉన్న బిఆర్ఎస్ నేతలు, సత్యనారాయణ రావు అనుచరులు కాంగ్రెస్ పార్టీలోనే చేరారు. కానీ విరంతా ఉన్నప్పటికీ కార్యకర్తలను ఒక్కతాటిపైకి తీసుకురాలేకపోతున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీలో ఒక్కరిద్దరు నేతలు ఉన్నప్పటికీ కార్యకర్తలను ఒక తాటిపైకి తీసుకురావడంలో విజయం సాధిస్తున్నారనే చెప్పుకోవాల్సి న అవసరం ఉందని తెలుస్తుంది. అందుకే ఆచితూచి అడుగేసి పార్టీకి లాభం చేసే నాయకునికి గ్రామ కమిటీ అధ్యక్ష పదవి అప్పగించాలని పలువురు కోరుతున్నారు.

**చెప్పుడు మాటలు వింటే....!**

చెప్పుడు మాటలు వింటే చెడిపోతారు అనే సామెత గతంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యేలకు తెలుసు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అదే తోవలో ఇప్పుడు కూడా నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును తప్పుదోవ పట్టిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీకి లాభం చేసే వారిని కాకుండా తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులకు పదవులు అంటగట్టి కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కష్టాల్లోకి నెట్టేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంతమంది నేతలు వర్గాలను పెంచిపోచిస్తూ పార్టీని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెప్పుడు మాటలు వినకుండా పనిచేసే వారిని గుర్తించి పార్టీ పదవులు ఇవ్వాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రజలు కోరుతున్నారు.

**స్థానిక ఎన్నికల్లో గ్రామ కమిటీలే కీలకం**

జూన్, జూలై మాసాలలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని గ్రామాల్లో పుకార్లు వ్యాపిస్తున్నాయి. అయితే ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరిపితే ఏ పార్టీకి లాభం చేకూరుతుంది అనే విధంగా ఇప్పటికే ఇంటిలిజెన్సీ విభాగం, కొన్ని ప్రైవేటు సంస్థలు, ఒకరిద్దరూ మంత్రులు, ప్రభుత్వం వేరువేరుగా సర్వేలు నిర్వహించినట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర నుండి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వరకు గ్రామ కమిటీలే స్థానిక ఎన్నికలకు కీలకమని భావిస్తున్నట్లు తెలిసింది. గ్రామ కమిటీలు బలంగా ఉంటే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తుందని భావిస్తున్నట్లు తెలిసింది. అందుకే త్వర త్వరగా గ్రామ కమిటీలను పూర్తిచేస్తే మండల కమిటీలను, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. అయితే ఎమ్మెల్యే అనుచరులనే కాకుండా పార్టీని కాపాడే బలమైన నాయకులకు గ్రామ కమిటీ లలో పదవులు ఇవ్వాల్సి న అవసరం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

# ఉద్యోగుల సమస్యలపై వచ్చే నెల జూన్ 2వ తేదిన సానుకూల స్పందన

## టి జి వో నేత ఏలూరి శ్రీనివాస రావు

*మే 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఉద్యోగుల సమస్యలపై వచ్చే నెల 2వ తేదిన ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు అన్నారు. టి జి వో సీనియర్ నాయకులు, పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా మైనారిటీ ల సంక్షేమ అధికారి దాసరి మురళీధర్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభ హనుమకొండ లో ని మయూరి గార్డెన్స్ లో జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరి మాట్లాడుతూ హక్కు ల సాధన కోసం పోరాటానికి సిద్ధంగా వుండాలి అన్నారు. ఉద్యోగులు ఉద్యోగులు గానే ఉండాలని, సంఘాలు ఏ రాజకీయ పార్టీ కి అనుబంధంగా ఉండకుండా పని చేయాలి అన్నారు. మనం సంఘటితంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్య లపై కార్యాచరణ ఉంటుంది అన్నారు. జె ఎ సి ని పునరుద్ధరించామన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగుల పక్షపాతి నని అన్నారు. సమస్యలు ఉన్నప్పుడు సంఘాలు ప్రస్థావించాలని కోరారు. అప్పుడే సభ్యుల సమస్య లు పరిష్కారం అవుతాయని శ్రీహరి అన్నారు. ఉద్యోగానికి న్యాయం చేస్తూ, ఉద్యోగుల సమస్యలపై పని చేయడం అభినందనీయం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. టిజీవో రాష్ట్ర కోశాధికారి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారుల సమస్యల పై అహర్నిశలు పనిచేసారని తెలిపారు. ఉద్యోగులకు పదవీ విరమణ పొందడం సహజమని, వారి ఆరోగ్యం బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకాంక్షి ంచారు. కారం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలి కానీ వారిని అడ్డం పెట్టుకుని రెండు శాతం వున్న ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. సంఘం ప్రయత్నాలు ఫలించాలని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల అధికారులు ఘనంగా సన్మానించారు. టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్ రావు అధ్యక్షతన సభ జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ దాసరి కృష్ణా రెడ్డి, టిజీవో నాయకులు ఆకవరం శ్రీనివాస్, టిజీవో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్, కోలా రాజేష్, ఆస్నాల శ్రీనివాస్, కిరణ్ టీఎన్ జీవో హనుమకొండ నాయకులు ఆకుల రాజేందర్, సోమయ్య, ఎంపిడివో ల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, వరంగల్ జిల్లా టీ ఎన్ జి వో అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ మాట్లాడారు. టిజీవో ల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు వనజా రెడ్డి, సర్వర్ హుస్సేన్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. దాసరి కృష్ణా రెడ్డి, డి ఆర్ డి వో మేన శ్రీను, టిజీవో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాం రెడ్డి, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, కిరణ్ కుమార్, కోలా రాజేష్, ఆస్నాల శ్రీనివాస్, టీఎన్ జీవో హనుమకొండ నాయకులు ఆకుల రాజేందర్, సోమయ్య, సంజీవరెడ్డి, రఘుపతి రెడ్డి, ఎంపిడివో ల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, వరంగల్ జిల్లా టీ ఎన్ జి వో అధ్యక్షులు గజ్జెల రాంకిషన్, దాస్యా నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు





# సురేఖ మండల సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నిక.

*శాయంపేట, మే 29, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం సురేఖ మండలి సమాఖ్య నూతన పాలకవర్గాన్ని గురువారం ఎన్నికల అబ్జర్వర్ లు ఎన్.ప్రవళిక,ఇ.కవితల ఆధ్వర్యంలో ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గడిపే సుమలత, కార్యదర్శిగా పెద్దకోడపాక గ్రామానికి చెందిన అమ్మ వసంత, కోశాధికారిగా మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పనలను ఈసీ మెంబర్లు ఎన్నుకున్నారు. అనంతరం ఏపీఎం శ్రీధర్ రెడ్డి, సీసీలు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ పొందిన పాలకవర్గాన్ని సత్కరించారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## డి ఈ ఓ వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 29:*

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షి ంచుకోవాలని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి వాసంతి అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన బడిబాట ప్రచార జాతను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఊరి బడి పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దామని ప్రతి తల్లిదండ్రులు ముందుకు రావాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నేడు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులకు రెండు జతల యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని ,ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వం కల్పించిన పదోన్నతుల ద్వారా పాఠశాలల్లో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులుఉన్నారని, ఉపాధ్యాయుల కొరత లేదని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కోసం నేడు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను చైతన్యంచేస్తూ ప్రచార జాతను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదక వర్గ సభ్యురాలు శ్రీమతి విద్యాదేవి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ జ్యోతి ,జిల్లా కార్యదర్శులు పి చంద్రయ్య ,లింగారావు , కే.మోజెస్ ,మెరుగు ప్రసన్నానంద్ , కే సదానందం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీ భాస్కరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బ్రహ్మాచారి, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నార







# మానవ అక్రమ రవాణా పై ప్రజ్వల ఆర్గనైజేషన్ వారిచే అవగాహన కార్యక్రమం

*ప్రభాతవార్త (విద్యా విభాగం)హనుమకొండ మే 29 :*

స్థానిక గ్రీన్ వుడ్ పాఠశాల , ఎర్రగట్టు గుట్ట యందు 28/05/2025 న హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారినణి శ్రీమతి డి.వాసంతి ఆధ్వర్యం లో ప్రజ్వల ఆర్గనైజేషన్ వారు వరంగల్ మరియు హనుమకొండ జిల్లా లోని కేజీబీవీ, టీజీ ఎం ఎస్, గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులకు "మానవ అక్రమ రవాణా " పై రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో హనుమకొండ,వరంగల్ జిల్లాల జి ఈ సి ఓ లు సునీత , ఫ్లొరెన్స్ లు పాల్గొన్నారు. రెండవ రోజు శిక్షణ తరగతులను ఉద్దేశించి గౌరవ హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి వాసంతి మాట్లాడుతూ నేడు సమాజంలో రోజు రోజుకు మానవ అక్రమ రవాణా పెరిగిపోతుందని,ఈ విషయం పై ప్రతి ఒక్క ఉపాధ్యా యుడు అవగాహనను పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలలోని విద్యార్థులకు పూర్తి రక్షణ కల్పించటం మన బాధ్యత అని,ఉపాధ్యాయులు విద్యార్థులకుమార్గదర్శకులుగావ్యవహారించాలని, ప్రతి విషయము చెప్పుకునే నమ్మకమైన వ్యక్తి గా ఉండాలని అని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజ్వల ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్ ఎం సురేష్, కోఆర్డినేటర్ బి. రాము, కేజీబీవీ ధర్మసాగర్ హసన్పర్తి స్పెషల్ ఆఫీసర్లు మాధవి, స్వప్న లు మరియు వరంగల్ ,హనుమకొండ జిల్లాలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# ఈ విద్యా సంవత్సరం గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించ వద్దు

## డి ఈ ఓ వాసంతి

*ప్రభాతవార్త (విద్యా విభాగం) హనుమకొండ మే 29 :*

జిల్లాలోని సమస్త విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియ జేయునది ఏమనగా, మీ పిల్లలను ప్రభుత్వ నిబంధనల మేరకు గుర్తింపు కలిగిన పాఠశాలలో మాత్రమే విద్యాసంవత్సరం20252026కు చేర్పించవల సిందిగా కోరనైనది. మండల విద్యా శాఖాధికారులకు తెలియజేయునది ఏమనగా, మీ వరిథిలోని గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయ వలసిందిగా/సీజ్ చేయవలసిందిగా కోరనైనది.ప్రైవేటు పాఠశాలల కరెస్పాండెంట్స్ కి తెలియజేయునది ఏమనగా, మీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, నోట్ బుక్స్, పెన్స్ తదితర వస్తువులు మీ వద్దనే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేయుచున్నారని మీపై అభియోగం వచ్చినది. కావున ఈ విద్యాసంవత్సరం 20252026నకు ఎటువంటి కొనుగోలును మీ పాఠశాలలో నిర్వహించరాదని, ఇట్టి చర్యలు మరలా కొనసాగిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోబడునని డి ఈ ఓ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉద్యమకారులను ఆదుకోవాలని గాంధీ విగ్రహానికి వినతి.

*శాయంపేట, మే 29, (ప్రభాతవార్త)*

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఉద్యమకారులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల జిల్లా కో కన్వీనర్ పొడి శెట్టి గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు రంగు మహేందర్, పల్లెబోయిన సారయ్య, కానుగుల నాగరాజు, దేవరాజు, నవీన్, ఉప్పు రాజు, తుమ్మ ప్రభాకర్, దుంపల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 31న ములుగులో అమరులను స్మరించుకుందాం రండి

ములుగు, మే 29, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలోని సి పి యు ఎస్ ఐ పార్టీ అమరవీరుల స్థూపం వద్ద ములుగు భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కరపత్రం ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న మాట్లాడుతూమా వాడలో మా రాజ్యం లక్ష ్య సాధనలో భాగంగా ఇండియా కమ్యూనిస్టు విప్లవోద్యమ రథసారథి కుల వర్గ పోరాట సిద్ధాంతకర్త సబ్బండ కులాలకు రాజ్యాధికారం కావాలని మలి దిశ తెలంగాణ కోసం అనునిత్యం పోరాడిన వీరుడు కామ్రేడ్ మారోజు వీరన్న 26 వ వర్ధంతిని ఈ నెల 31న అమరవీరుల స్థూపం వద్ద నిర్వహిస్తున్నామని ముందుగా అంబేద్కర్ కు పూల మాలవేసి ర్యాలీగా బయలుదేరి అమరవీరుల స్థూపం వద్దనే బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇట్టి సభ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉంటుందని తెలిపారు. ఇండియా కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలోనే తొలిసారిగా కుల వర్గ జంట పోరాటాన్ని ఎజెండా ఎక్కించిన కుల వర్గ పోరాట నాయకుడు కామ్రేడ్ మారోజు వీరన్న అని అన్నారు. మారోజు వీరన్న అభిమానులు సానుభూతిపరులు పార్టీ కార్యకర్తలు పూర్వ విప్లవమిత్రులు పూర్వ ఉద్యమ మిత్రులు వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు మేధావులు ప్రతి ఒక్కరూ హాజరై ఈ యొక్క సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి పి యు ఎస్ ఐ పార్టీ ములుగు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వావిలాల లక్ష ్మణ్ ,గట్ల రాజన్న దళిత బహుజన రాజ్యాధికార సమాఖ్య రాష్ట్ర కో కన్వీనర్ ముంజల బిక్షపతి జేఏసీ చైర్మన్ జంగిల్ రఘు గద్దర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత దారుణ హత్య

**కట్టుకున్న వాడే కాలయముడైన వైనం**

**భార్యపై అనుమానంతోనే భర్త హత్య చేసినట్లు వినికిడి**

**హత్య ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,



కట్టుకున్న వాడే కాలయముడై అనుమానంతో భార్యను హతమార్చిన ఘటన ములుగు జిల్లాలో సంచలనం కలిగించింది. ఇంటిలో ఎవరు లేని సమయంలో భార్యను హతమార్చినట్టు తెలుస్తోంది. ఈ ఘటన పూర్వపరాలలోకి వెళితేములుగు జిల్లా ములుగు మండలంలోని జంగలపల్లి క్రాస్ రోడ్డు వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకున్న దారుణ హత్య ఉదంతం జంగాలపల్లి గ్రామంలో తీవ్ర సంచలనం కలిగించింది. స్థానికులు చెప్పిన కథనాల ప్రకారం, స్థానికుడు సంగరబోయిన లక్ష ్మయ్య తన రెండో భార్య సౌందర్య (40) తో సుమారు నెల రోజుల క్రితం దంపతుల మధ్య గొడవలు జరిగినట్టు తెలుస్తున్నాయి. ఈ క్రమంలో సౌందర్య తన భర్త లక్ష ్మయ్య దగ్గర నుండి తన పుట్టింటి వెళ్లిపోయింది. వారంరోజుల క్రితం గ్రామ పెద్దలుఇరువురి తరపున మధ్యవర్తిత్వం చేసి ఆమెను తిరిగి లక్ష ్మయ్య ఇంటికి పంపించారు. సౌందర్య కుమారుడు మంగళవారం రోజున అజయ్ డిగ్రీ పరీక్షల నిమిత్తం హనుమకొండకు వెళ్లాడు. అదే రోజు రాత్రి లక్ష ్మయ్య, సౌందర్యల మధ్య మళ్లీ గొడవ జరిగిందని, ఈ క్రమంలో లక్ష ్మయ్య సౌందర్యం హత్య గావించాడని తెలుస్తోంది. డిగ్రీ పరీక్షల నిమిత్తం మంగళవారం హనుమకొండ వెళ్లిన అజయ్ బుధవారం రాత్రి అజయ్ ఇంటికి వచ్చినప్పుడు తలుపులు లాక్ అయి ఉండటాన్ని గమనించి, లోపలికి వెళ్లగా రక్తపు మడుగులో అప్పటికే మృతి చెంది ఉన్న తల్లి మృతదేహాన్ని చూసి షాక్కు గురయ్యాడు. అజయ్ తేరుకొని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ములుగు సీఐ, ఎస్సైలు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. సౌందర్య మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గ్రామస్తులు చెబుతున్న కథనం ప్రకారం, లక్ష ్మయ్య భార్యపై అనుమానంతో వేధిస్తున్నాడని, హనుమకొండకు కుమారుడు వెళ్లిన సమయాన్ని అదనగా చూసుకొని తన భార్య సౌందర్యను హత్య చేసి పారిపోయినట్టుగా చెబుతున్నారు. ప్రస్తుతం పోలీసులు లక్ష ్మయ్య కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి

## రవీందర్ మరణం టిటియు సంఘానికి తీరని లోటు

**ఆయన అకాల మరణం చాలా బాధాకరం**

**రవీందర్ కుటుంబానికి టి టి యు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**

**టి టి యు రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి**

**ఘనంగా సంతాప సభ,**

**అధికారులు,నాయకులు,**

**అదివాసులు,బంధువులు,గ్రామస్తుల ప్రగాఢ సంతాపం**

ప్రభాతవార్త ఏటూరు నాగారం న్యూస్:



కోర గట్లరవీందర్ మరణం తెలంగాణ టీచర్ యూనియన్ కి తీరని లోటని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, దశదినకర్మ సందర్భంగా టీటీయు ఆధ్వర్యంలో గురువారం సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సభ స్వాగతం ఉపన్యాస్కులుగా కలం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సదానందం పాల్గొనగా, సభాధ్యక్షులుగా టిటియు ములుగు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్ వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా టిటియు రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి హాజరై, రవీందర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. కన్నాయిగూడెంమండలానికి చెందిన రవీందర్ చింతగూడెం ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. అతను విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, గ్రామీణ ప్రాంతంలో ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. నిరుపేద పిల్లల చదువులకోసం ఆర్థిక సాయంతో పాటు, సామాజిక కార్యక్రమాలలో, విద్యార్థులను తీర్చిదిద్దడంతోపాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన శ్రమించారన్నారు. ఆయన కుటుంబానికి తెలంగాణ టీచర్స్ యూనియన్ ఎప్పటికీ అండగా ఉంటున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఆదివాసులు, నాయకులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ డబ్ల్యూటీయు జాతీయ కన్వీనర్ పొదెం కృష్ణ ప్రసాద్, పొలం ఆదర్శన్ రెడ్డి, గొంది బిక్షపతి, నరసింహస్వామి, కోటయ్య, కృష్ణమూర్తి, రమేష్, పళ్ళ బుచ్చయ్య, పొదెం బాబు, అలం ప్రభాకర్, సురేందర్, రాంబాబు, అమిరిశెట్టి సారంగపాణి, ఆర్ ఎన్ స్వామి, సదానందం, రామారావు, రాజమౌళి, పర్వతాలబిక్షపతి, వీరభద్రం, రౌతు రాజు, రాజేంద్రాచారి, రాజశేఖర్ వంకుడోతు రాంబాబు నాయుడుతదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## అభివృద్ధి పథంలో పోచాపురం ఆశ్రమ పాఠశాల,,!!

**ప్రత్యేక సౌకర్యాలు కల్పించిన ఐటిడి ఏ**

**ప్రతిభవంతులుగా**

**ఎదిగేందుకు ప్రిన్సిపాల్ పటిష్టచర్యలు,**

**మెరుగైన,విద్యా, క్రీడల్లో దూస క పోవడం,**

తాడ్వాయి ప్రభాతవార్త మే 29



మండలం లోని పోచాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల్లో మెరుగైన విద్యాబోదనతోముందుకు దూసుకుపోతుంది ప్రాథమిక స్తాయిలోనె విద్యార్థులకు పునాదిని పటిష్టంచేస్తూ చర్యలు చేపట్టారు ప్రతిభవంతులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యను బోదిస్తున్నారు. క్రీడల్లో మండలస్తాయినుంచి ఇప్పుడే జిల్లా స్తాయికి వెల్లేవిదంగా పాఠశాల పీ ఈ టి శిక్షణ ఇస్తున్నారు. ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదల అన్నింటిలో రాణిస్తున్నారు ప్రధానోపాధ్యాయులు ఇరుప క్రిష్ణవేణి ప్రోత్సాహం ఆపాఠశాల అభివృద్ధికి దోహదపడుతుంది, పోచాపురం చుట్టు ఉన్నగ్రామాల గిరిజన తల్లిదండ్రులు, దూరప్రాంతాలకు చెందిన వాళ్లు మీపిల్లలను పోచాపురం గురుకులంలో చేర్పించమని నిర్వహకులు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు మెరుగైన పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు నెలలో మూడుదపాలుగా డాక్టర్లచేత వైద్యంపరీక్షలు ఉంటాయన్నారు. దీంతో ప్రతీవిద్యార్థి ఆరోగ్యంగా ఎదుగుటకు దోహదపడతారన్నారు ఒకటీ నుంచి మూడు తరగతులు, నాలుగునుంచు ఏడు తరగ తులకు అడ్మీషన్లు తీసు కుంటున్నట్లు తెలిపారు ,పేరెన్నికగన్న లేనిపిల్లలు కూడ తీసుకుని ప్రతిభవంతులుగా తీర్చిదిద్దు తున్నట్లు తెలిపారు ములుగు జిల్లా కో ఆర్డినేటర్ డి శ్రీనివాస్ రెడ్డి, లేక భూపాలపెల్లి కో ఆర్డినేటర్ టి హరిసింగ్ మిగతావివరాలు తెలుపుతారని సూచించారు. తల్లిదండ్రులు, తమపిల్లలను ప్రభుత్వపాఠశాల్లో చదివించి వాల్లభవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరుతున్నారు. ప్రవేటుపాఠశాలల మాయమాటలు నమ్మితె మీపిల్లలకు భవిష్యత్తు పోతుంది, డబ్బులు వృథావుతాయన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:

ఏటూరునాగారం మండల కేంద్రం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎస్డీఎఫ్ ద్వారా మంజూరైన 10 లక్షలు రూపాయల నిధులతోగుడి కాంపౌండ్ వాల్ నూతన పనులను పాలకాయ కొట్టి ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ ర్స వడ్ల వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు చిటమటరఘు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క ప్రత్యేక చొరవతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా సీతారామచంద్ర ఆలయ కమిటీ తరఫున మరియు గ్రామ ప్రజల తరఫున మంత్రి



గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారుఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీజిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ !! మండల ఉపాధ్యక్షుడు చెన్నూరి బాలరాజు, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షి త్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ, సర్వ సాయి, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్, టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, టౌన్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఇరవేణి రాంలాల్, సునార్కని శ్రీనివాస్, కందుకూరి రతన్, పొలాబోయిన గోపాల్, ముజామిల్, సాయిని ప్రవీణ్, సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ఎం సి పి ఐ పేరుతో చలామణి కావాలని చూస్తున్న నాయకులకు ఎం సి పి ఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ బహిరంగ లేఖ

**గాదగోని రవి, ఎంసిపిఐ (యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

*మే 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సిపిఎం పార్టీ నుండి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ని బహిష్కరించిన తర్వాత 1984 ఫిబ్రవరి 18వ తేదీన యంసిపి పార్టీగా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి అన్నారు. తర్వాత రాజస్థాన్ బీహార్ రాష్ట్రాలలో పార్టీ ఏర్పాటుతో అది అ ఖిల భారత పార్టీగా యంసిపిఐగా 1984 సెప్టెంబర్ లో ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుంచి 2006 న చండీగఢ్లో జరిగిన ఐక్య మహాసభ వరకు ఎంసీపీఐగా కొనసాగింది. కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల నుండి మరి కొంతమంది కామ్రేడ్స్ కలిసినప్పుడు 2006 సంవత్సరం చండీగఢ్ యూనిటీ మహాసభలో ఎం సిపిఐ(యు)గా నామకరణం చేయడం జరిగింది. 2006 మహాసభకు ముందు ఎం సి పి పార్టీ కార్యక్రమాన్ని మారిన పరిస్థితులకు అనుగుణంగా తాజా పరుచుటకు ఒక కమిటీ వేయడం జరిగింది. ఇందులో ఆంధ్ర నుండి ఇపుడు యంసిపిఐ గా చెలామణి కావాలని తాపత్రయ పడుతున్న నాయకుడు ముఖ్యుడు. 2006లో తాజాపరిచిన కార్యక్రమము నిబంధనవళి ఆధారంగానే ఎంసిపిఐ (యు )పార్టీ నడుస్తుంది. దీనికి ప్రస్తుతము కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కామ్రేడ్ అశోక్ ఓంకార్ అంతకు ముందు జాతీయ కార్యదర్శిగా ఉన్న అమరజీవి కామ్రేడ్ మహ్మద్ గౌస్ దేశంలో అనేక రకాలుగా చీలి ఉన్న కమ్యూనిస్టు పార్టీ లను ఐక్యం చేయుటకు చేసిన కృషి లో భాగంగా కామ్రేడ్ అశోక్ ఓంకార్ అట్టి కృషి ని కొనసాగింపు లో భాగంగా యంసిపిఐ(యు) ఆర్ యం పి ఐ లతో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి ప్రస్తుతం ప్రజా సంఘాల ను ఏకం చేసి రానున్న కాలంలో మరిన్ని పార్టీలను ఐక్యం చేయుటకు చర్చలు జరుగుతున్నాయి. కమ్యూనిస్టుల ఐక్యత ప్రయత్నం లో భాగంగా యంసిపిఐ(యు) లో ఉండి వివిధ కారణాలతో విడిగా ఉంటున్న కామ్రేడ్ గోపి కిషన్,రాంపాల్ సైనీ, మహేందర్ నేహా ( రాజస్థాన్), కుల్దీప్ సింగ్, ప్రేమ్ సింగ్ భంగ్, కిరణ్ జిత్ సింగ్ షేఖాన్ (పంజాబ్), అనుభవ్ దాస్ శాస్త్రీ (ఉత్తర ప్రదేశ్) గార్లు కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ చొరవతో మే 2,3 తేదీలలో రాజస్థాన్ జోద్ పూర్ లో కామ్రేడ్లు కుల్దీప్ సింగ్, అశోక్ ఓంకార్ ల అధ్యక్షతన సమావేశం జరిపి వివిధ అంశాలను చర్చించి భిన్నాభిప్రాయాలు ఇంకా ఏమి ఉన్న అవి పార్టీ ప్రాథమిక సూత్రం అయిన కేంద్రీకృత ప్రజాస్వామిక సూత్రాలకు లోబడి చర్చించి పరిష్కారం చేసుకోవచ్చు అని త్వరలో ఉభయులు తమ తమ వారితో చర్చించి ఐక్య నిర్మాణం లోకి వెళ్ళాలని తీర్మానం చేసుకోవడం జరిగింది. ఆంధ్ర, తెలంగాణ వారు కూడా ఈ నిర్ణయాన్ని అమలు చేస్తారని మే 10 వ తేదీన పిబి ఉంది అని కామ్రేడ్ కుల్దీప్ సింగ్ సమావేశం లో ప్రకటించారు. ఇది జరిగిన తర్వాత యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ చొరవతో ఇక్కడ కూడా కలిసి పని చేద్దాం అని ఒక సీనియర్ నాయకుడు మధ్యవర్తిగా పార్టీ దేశంలో, రాష్ట్రంలో చేసిన కృషి వివరించి తెలంగాణ లో కూడా యంసిపిఐ గా చెలామణి కావాలని అనుకుంటూ ఉన్న వారితో చర్చలు చేయాలని కోరినప్పుడు ది:7 52025 ఆ మధ్య వర్తి కామ్రేడ్ మా ప్రతిపాదనలు వారితో చర్చలు చేసినపుడు అందుకు వారు అంగీకరించారు అని మేం 12 వ తేదీన మచ్చాపూర్ లో జరిగిన అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి సభ కు ఆహ్వానించాలని కోరగా వారి సలహాకు మేము అందుకు అంగీకరించి మచ్చాపూర్ సభకు ఆహ్వానించాం. దీనికి లింగం పెల్లి శ్రీనువాస రెడ్డి హాజరైనారు. దానిలో భాగంగా నే ఆంధ్రలో కూడా ఉమ్మడి గా కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి సభ నిర్వహించటం జరిగింది.ఆంధ్ర లో ఉమ్మడి గా మే 21 వ తేదీన సమావేశం అయి ఆలిండియా నిర్ణయం అమలు చేస్తాం అని తెలియ చేసారు. ఈ సమయంలో ఆలిండియా కమిటీ నిర్ణయం నకు కట్టుబడి ఆ నిర్ణయం ను అమలు చేస్తాం అంటునే దానికి బిన్నంగా ఐక్యతకు నష్టం కలిగించే విధంగా ఆలిండియా నిర్ణయం రాకుండానే తెలంగాణ వరంగల్ లో యంసిపిఐ ప్రథమ రాష్ట్ర మహాసభలు అని మే 26,27,28 జరుపుటకు పూనుకోవడం ఇది కేంద్రీకృత ప్రజాస్వామిక సూత్రాలకు పూర్తి భిన్నమైన చర్య. కావున ఆలిండియా కమిటీ చేసిన ఐక్య తీర్మానం నకు కట్టుబడి ఉండాలని కోరుతున్నాం. మధ్యవర్తి కి ఇచ్చిన మాట తప్పటం ఏకపక్షంగా గతంలో సమిష్టి నిర్ణయం లకు బిన్నంగా వెళ్ళినట్లు గా నే ఇప్పుడు వెళ్ళటం కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత ప్రయత్నాలకు భంగం కలిగించే వారు అవుతారు అని స్పష్టం గా చెపుతున్నాం. 2006 చండీగఢ్ పార్టీ కార్యక్రమం యంసిపిఐ(యు)ది. కానీ ఆ కార్యక్రమం యంసిపిఐ కార్యక్రమం అని ఆ పేరుతో మహాసభలు జరుపటం అనైతికం. యంసిపిఐ (యు ) కార్యక్రమం రూపకల్పనలో ఉన్న ఒక నాయకుడు తిరిగి యంసిపిఐ(యు) నిర్మాణం కొనసాగుతుండగానే, యంసిపిఐ పేరుతో చెలామణీ కావాలని అమరజీవులు కామ్రేడ్ ఓంకార్, కామ్రేడ్ బి యన్ ల మరియు అమరవీరుల పోటోలు పెట్టుకొని ప్రచారం చేసుకోవడం సరైంది కాదు. కమ్యూనిస్టు ల ఐక్యత కాదు కదా, ఉన్న కమ్యూనిస్టు పార్టీ నే గందరగోళం పరిచిన వారు అవుతున్నారు. కావున మేము చేసే ఐక్యత ప్రయత్నాలు ఫలించాలంటే ఆలిండియా వారు సమావేశం అయ్యే వరకు మీరు మీ మీటింగ్ లను వాయిదా వేసుకోవాలని కోరుతున్నాం. మే 10 న చండీగఢ్ లో జరుగాల్సిన పిబి ఏ కారణం చే వాయిదా పడిందో మీకు తెలుసు, అది జరిగితే వచ్చే రిపోర్ట్ కూడా మీకు తెలుసు. ఐక్యం అవుదాం అని మేము పదే పదే డైరెక్టుగా మీతో, మధ్యవర్తుల తో రమ్మని అంటుంటే మీరు వేరే పార్టీ పెట్టు కొనుటకు మహాసభలు జరుపుకోవడం ఏమి అవసరం వచ్చింది అని అడుగుతున్నాం. సమసమాజ స్థాపన జరుగాలన్న, సామాజిక న్యాయం ఏర్పడాలన్న ఈ దేశం లో కమ్యూనిస్టు ల ఐక్యత అవసరం ఎంతైనా ఉంది. కావున కమ్యూనిస్టు ల ఐక్యతకు, యంసిపిఐ(యు ) ఐక్యతకు ప్రాముఖ్యత ఇచ్చి పునరాలోచన చేయాలని కోరుతున్నాము.మా ఈ ప్రయత్నం ఓపికను అర్థం చేసుకోండి అని , తక్షణమే ఐక్యత కోసం కలిసి సాగె అన్ని చర్యలకు కలిసి రావాలని కోరుతున్నాం.విప్లవ వందనాలతో, గాదగోని రవి యంసిపిఐ (యు ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి.

# చిరువ్యాపారుల జోలికిరావొద్దు

**కార్మికుల పొట్టకొట్టొద్దు**

**కార్మిక భవనం కట్టితీరాల్సిందే**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, దాస్యం వినయ్ భాస్కర్**

*మే 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం మాజీ అధ్యక్షులు ముత్తోజు సత్యనారాయణ రావు సంస్మరణ కార్యక్రమాన్ని కార్మిక మాసోత్స వాల్లో భాగంగా గురువారం రోజున లష్కర్ బజార్ హమాలీ అడ్డా వద్ద నిర్వహించారు.మొదట సత్యనారాయణ చిత్రపటానికి దాస్యం వినయ్ భాస్కర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ తల్లి రాజేశ్వరి కి, భార్య నిర్మల కి ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. ..సత్యనారాయణ తో 30 ఏండ్ల అనుబంధం ఉందని అన్నారు.కార్మికుల హక్కుల సాధన కోసం సత్యనారాయణ రావు పోరాడారు అని అన్నారుఆర్టీసీలో పని చేసినప్పుడు ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధన కోసం కొట్లాడారు.పదవీ విరమణ పొందిన అనంతరం సైతం రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడారు.కార్మిక మాసోత్స వాల్లో భాగంగా సత్యనారాయణ పేరిట కార్యక్రమాలను నిర్వహించడం, కార్మికులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుతాం అని అన్నారు.వీధి, చిరు వ్యాపారుల జోలికి వెళ్లొద్దు, చిరు వ్యాపారుల హక్కులను కాలరాయొద్దు, చిరు వ్యాపారుల చట్టం , వారికి హక్కులు ఉన్నాయి అని అన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయి, ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయి.కార్మిక, కర్షకుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది అని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.ఈ సంస్మరణ సభలో పాల్గొన్న దాస్యం వినయ్ భాస్కర్ ని హనుమకొండ చౌరస్తా చిరు వ్యాపారులు కలిసి వారి గోడు తెలిపారు... వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, సీనియర్ నాయకులు గొర్రె విజయ్, కార్మిక నాయకులు నాయిని రవి, రవీందర్ రెడ్డి, సంజీవ్, ఇస్మాయిల్, రాజు, భిక్షపతి, శివకుమార్, శ్రీధర్ రెడ్డి, తదితరులు తెలిపారు.





# ప్రఖ్యాత సైకాలజిస్ట్, మోటివేటర్ బరుపాటి గోపి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*ప్రభాతవార్త సుబేదారి:*

గురువారం రోజు తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో, ప్రఖ్యాత సైకాలజిస్ట్ మరియు మోటివేటర్ డాక్టర్ బరుపాటి గోపి గారి ఆధ్వర్యంలో



వరంగల్ జిల్లా నుండి వచ్చిన 100 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ..స్ట్రెస్ మేనేజ్మెంట్, ఫ్యామిలీ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్.. వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించబడింది.ఈ కార్యక్రమం వరంగల్ డీఈఓ శ్రీ మామిడి జ్ఞానేశ్వర్ పర్యవేక్షణలో,డిఎస్ఓ కె. శ్రీనివాస్ ..తిలీప్ సుజన్ తేజ, ....బిటీలీ ఎస్. రవీందర్, ....బిటీలీ బి. మహేశ్ నాయక్.. గారుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.

# శ్రీమతి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి పాలాభిషేకం

*రాయపర్తి ప్రభాతవార్త మే 29*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ గారి ఆదేశాల మేరకుపాలకుర్తికి !!!!!! కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుఫలించిన ఎంమ్మెల్యే యశస్విని రెడ్డి గారి కృషిగ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన వి రాయపర్తి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గార్ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈరోజు రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలకుర్తికి సుమారు రెండు కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిన శుభ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు,నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి,ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకున్న కార్యక్రమం..రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూనియోజకవర్గానికి రెండు కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన శుభ సందర్భంగా మండల కేంద్రంలో పాలాభిషేకాన్ని నిర్వహించినట్లు తెలిపారు,ఈ ప్రాజెక్టు సాధించడంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి ప్రధానంగా నిలిచిందని,నియోజకవర్గ భవిష్యత్తు తరాల అభివృద్ధికి బలమైన పునాది ఈ పాఠశాల కానుందని,గ్రామీణ పేద గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యతమైన విద్య అందించబడుతుందని అన్నారు,గత మూడు శతాబ్దాలుగా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా ఝాన్సీ రాజేందర్ గారి కుటుంబం అందరికి ఆదర్శనీయం అన్ని అన్నారు, ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు,మండల అధ్యక్షుడు,గ్రామ పార్టీ అధ్యక్షుడు,మండల ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పదవి లేకున్నా ప్రజలపై మమకారం తగ్గలేదు

**-రైల్వే అభివృద్ధి పనులను పరిశీలించిన**

**-మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: పార్టీ అధికారంలో లేకున్నా ఆ నేతకు పదవికాలం పూర్తి అయినా ప్రజలపై మమకారం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషిచేస్తూనే ఉన్నారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక సిగ్నల్ కాలనీలో రైల్వే అభివృద్ధి పనులు



కొనసాగుతుండగా కల్వర్టు కుంగిపోయింది. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అభివృద్ధి పనులను పరిశీలించారు. కల్వర్టు కుంగటంతో వర్షపు నీరు సాఫీగా వెళ్లిపోవడానికి రైల్వే, మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. వర్షాకాలం సమీపిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజు ఏదో ఒక వార్డుకు వెళ్లి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తున్నారు. దీంతో పదవి లేకపోయినా మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రజల గురించి నిత్యం ఆలోచిస్తున్న తీరును పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. మాజీ చైర్మన్ వెంట దౌలగర్ శంకర్, గుండ్లపల్లి వీరేందర్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త

## ఉచిత రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలి

**-తహశీల్దారు కె.కృష్ణవేణి**

మరిపెడ,మే29,(ప్రభాతవార్త):




తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉచిత రేషన్ సన్నబియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని మరిపెడ తహశీల్దారు కె.కృష్ణవేణి రేషన్ డీలర్లను ఆదేశించారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత రేషన్ సన్నబియ్యాన్ని తెల్లరేషన్ కార్డుదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ నెలలోనే లబ్ధిదారుని నుండి మూడుసార్లు తంబు వెయించి పంపిణీ చేయనున్నందున అతి జాగ్రత్తగా పంపిణీ చేయాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడ్డ సహించేది లేదన్నారు. సమయపాలన పాటిస్తూ తూకంలో తేడాలేకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. వారి వెంట మండల ఆర్.ఐ రెడ్డిమల్ల శరత్‌కుమార్, మండల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుఖాణాల్లో ఆకస్మిక తనిఖీలు

మహబూబాబాద్ టౌన్,మే29,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని కిసాన్ అగ్రిమాల్, బాలాజి అగ్రిమాల్, తెలంగాణ ఆగ్రోస్, శ్రీనివాస రైతుసేవా కేంద్రం విత్తన దుకాణాల్లో పట్టణ సిఐ పెండ్యాల దేవేందర్, తహశీల్దారు రాజేశ్వర్‌రావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఎరువుల డీలర్ల లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్‌లు తనిఖీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, ఎం.ఆర్.పి ధర కంటే తక్కువ ధరకు విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## ఫర్టిలైజర్స్ విత్తన షాపుల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

బయ్యారం,మే29,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని సొసైటి, మదీనా ట్రేడర్లలో టాస్క్‌ఫోర్స్ టీం తహశీల్దారు నాగరాజు, ఎస్సై కె.తిరుపతి, ట్రైనీ ఎస్సై బి.మౌనిక, ఎవో రాంజీనాయక్‌లు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్వాయిస్ బుక్స్, పీసీలు, బిల్‌బుక్స్, స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన షాపుల్లో లూజ్ విత్తనాలు విక్రయించరాదన్నారు. విత్తన కొనుగోలు సమయంలో రైతులు రసీదులు తీసుకొని భద్రపరుచుకోవాలన్నారు. బ్లాక్‌బోర్డు, స్టాక్‌బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని, డీలర్లు రోజువారిగా విక్రయాలను రిజిస్టర్‌లలో నమోదు చేయాలన్నారు.

## టాటా ఏస్ లారీ ఢీ

**-ఒకరి పరిస్థితి విషమం**

మరిపెడ,మే29,ప్రభాతవార్త: అతివేగంగా వచ్చి టాటాఏస్‌ను లారీ ఢీకొన్న ఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మండలకేంద్రంలోని నేతావత్‌తండా సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మరిపెడ మున్సిపాలిటికి చెందిన కృష్ణ క్లాత్‌స్టోర్ యజమాని వంగపేటి రామకృష్ణ తన వ్యక్తిగత పనుల నిమిత్తం వరంగల్ నుండి మరిపెడకు టాటా ఏస్‌లో వస్తున్న క్రమంలో ఖమ్మం నుండి వరంగల్‌కు వెళ్తున్న లారీ అతివేగంగా ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో టాటాఏస్ వాహనంలో ఉన్న రామకృష్ణకు తీవ్ర గాయాలైయ్యాయి. అధిక రక్తస్రావం కావడంతో క్షతగాత్రున్ని 108వాహనంలో ఖమ్మం ప్రశాంత్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మరిపెడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన సిపిఐ(ఎం) శిక్షణా తరగతులు

మరిపెడ,మే29,ప్రభాతవార్త:




కమ్యూనిస్టు కార్యకర్తలు నిరంతరం ప్రజల మధ్య ఉండాలని, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను, వారు చేస్తున్న తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. గురువారం శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వారికి మేము ఉన్నామనే భరోసా కల్పించాలన్నారు. గత ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని ఆశ చూపి లబ్ధిదారులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వకపోతే సిపిఐ(ఎం) ప్రభుత్వ భూమిలో పేదలకు గుడిసెలు వేసి ఇస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి మధుసూదన్, రాజన్న, లచ్చయ్య, రాజశేఖర్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజితోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలి

**-జిల్లా కో కన్వీనర్ గాడిపెల్లి శేఖర్**

మరిపెడ,మే29,ప్రభాతవార్త: తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజితోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కో కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని ఆర్అండ్‌బి గృహంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్ మాట్లాడుతూ ఈ నెల 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో తెలంగాణ జర్నలిస్ట్‌ఫోరం 25వసంతాల రజతోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నందున సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరూ జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మెంచు అశోక్, గండి విష్ణు, అనంతరాములు, నాగేందర్, సతీష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవకుడు గండి బాబు

**-జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి**

మరిపెడ,మే29,ప్రభాతవార్త:



మరిపెడ ఎంపిపిగా పదవిలో ఉండి గండి బాబు పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో సేవ చేశాడని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో గండి బాబు సంవత్సరికం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ యువ నాయకులు, స్నేహయాత్ అధ్యక్షులు నూకల అభినవ రెడ్డి, జిల్లా నాయకులు పానుగోతు రాంలాల్, కాలం రవీందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, వెంకటరెడ్డి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బయ్యారంలో వికసించిన 'మే' పుష్పం

బయ్యారం,మే29,ప్రభాతవార్త:



మే నెలలో మాత్రమే వికసించే పుష్పం బయ్యారం మండలంలో కనువిందు చేస్తుంది. మండలానికి చెందిన కొందూరి రవికుమార్ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన గార్డెన్‌లో మే పుష్పం వికసించింది. దేశంలో ఫుట్‌బాల్ లిల్లీ, బ్లడ్ లిల్లీ పేరుతో ఈ మొక్కను పిలుస్తారని రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నిజామాబాద్‌లో తన సోదరి ఇంటి వద్ద కనిపిస్తే అక్కడి నుండి ఎనిమిది సంవత్సరాల క్రితం మొక్కను తీసుకొచ్చి ఇంటి ఆవరణలో పెంచుతున్నట్లు తెలిపారు. మే నెలలో పూసిన పుష్పాలు జూన్ వరకు ఉండి ఎండిపోతాయన్నారు. ఈ పుష్పాన్ని చుట్టుప్రక్కల వారు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నట్లు తెలిపారు.

## అవయవ దాన అవగాహన సదస్సు

**భీమదేవరపల్లి మే 29 (ప్రభాతవార్త):**
కొత్త పెల్లి గ్రామంలోసదాశియ ఫౌండేషన్ ద్వారా అవయవ దాన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. గురువారం రోజున సదాశియ ఫౌండేషన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు కొంగల




రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్ర అవయవ శరీర శర్మ దానాలు చేయడం వలన దానం చేసిన వారు దానం పొందినవారు పునర్జన్మవుతుందని ఈ అవకాశం పొందినవారు అదృష్టంగా భావిస్తారని




అన్నారు. అనంతరంఅవయవ దాన అవగాహన సదస్సు ద్వారా కొత్తపెల్లి గ్రామంలోని 16 మంది గ్రామస్తులు నేత్రచెర్మ నానానికి ముందుకు వచ్చి అంగీకర పత్రాల మీద సంతకం చేశారు. అంగీకార పత్రాలపై సంతకం చేసిన అవయవ దాతలకు సదాశియా ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాలు ఐడి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కె శంకర్రావు జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ దళపతి పెద్దపల్లి రాజయ్య వెంకటమ్మ మాదుగుల అశోక్ ఆదర్ శ్రీనివాస్ రాగం రమేష్ పత్తిపాక వేణు రావుల మోహన్ రెడ్డి ఆదరి రమేష్ సల్పాల సురేందర్ రెడ్డి సంజీవరెడ్డి తిరుపతి సుధాకర్ సదాశివరెడ్డి పున్నం రవీందర్ కిరణ్ తదితర అవయవ దాతలు పాల్గొన్నారు

## జగన్నాథ్ పూర్ లో సిఎం సహాయ నిది చెక్ ల పంపిణీ...

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**
మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామ నివాసి ముటికే కుమార



స్వామి కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద అరువై వెయ్యాల రూపాయలు గల చెకు ను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కె శ్రీనివాస్ ఆధ్వర్యములో భాదితునికి చెక్ ను అందించినట్లు శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూటికే కుమారస్వామి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్యం బాగుకోసం ఈ నిధిని అందించామని ఈసందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో చిర్ర సుదర్శన్ పెంద్యాల భాస్కర్. మారేపల్లి సమ్మయ్య పెంద్యాల సామెల్ గూటం శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కార్తీక్ పంజాల అభిషేక్ రవిందర్ కొండల్ రెడ్డి రామరాజ్ మొదలగు వారు పాల్గొన్నారు....

## కొనుగోలు ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

**- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

**నర్మెట, మే29 (ప్రభాతవార్త):**
వర్షాకాలం వచ్చినందున కాంటాలు వేసిన ధాన్యాం వెంటనే మిల్లులకు తరలించాలని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మండలంలోని ఐజేపి సంఘాల ఆధ్వర్యంలో వెల్దండలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పరిశీలించారు.

## మండలాభివృద్ధిపై సమన్వయ సమావేశం

**తరిగొప్పుల, మే29 (ప్రభాతవార్త):**
స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేకాధికారి రాణాప్రతాప్ సింగ్ అధ్యక్షతన మండల సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, భూభారతి, వ్యవసాయం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్, వర్షాకాలంలో



సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, ఆరోగ్యశాఖ హెల్త్ క్యాంప్స్, రాజీవ్ యువ వికాసం పథకం, సన్నబియ్యం మూడునెలల ముందుగా పంపిణీ చేయు ప్రణాళిక,ఎంజిఎన్ఆర్ఇజీఎస్ కూలీల వేజ్ పెరిగే విధంగా చర్యలు, తదిత ర అంశాలపై ఆయా శాఖల అధికారులను అవగాహన కల్పించారు. జిల్లాలో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచావలని అందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆలేటి. దేవేందర్ రెడ్డి, ఎంపిఒ మాలతి, ఇంచార్జ్ తాసిల్దార్ రామారావు, ఏఎస్ఐ రాజయ్య, ఏపిఎమ్ రమాదేవి, ఏవో మనోహిత్, ఆరోగ్యశాఖ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, ఆర్ఐ ఆంధ్రయ, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్లస్టర్ ఏఈవోలు, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

**రఘునాథపల్లి, మే29 (ప్రభాతవార్త):**
ధాన్యం కొనుగోలు బస్తాలను వెనువెంటనే రైస్ మిల్లులకు త్వరితగతిన చేర్చాలని ఐకెపి నిర్వాహకులను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సూచించారు గురువారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జాఫర్ గూడెం, ఖిలాషాపూర్ గ్రామాల పరిధిలో పీఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, కొనుగోళ్ల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను సరైన విధంగా కప్పాలని, తేమ శాతం రాగానే ధాన్యం కాంటా పూర్తిచేసి బస్తాలను వెంటవెంటనే లారీలకు ఎక్కించి, రైస్ మిల్లులకు త్వరగా తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. అలాగే కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను సక్రమంగా నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అదే విధంగా కేంద్రంలోని రైతులతో మాట్లాడారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, తహసీల్దార్లు మొసిన్, రామానుజ చారి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఈసందర్భంగా ఏపిఎం మాదారపు రవి, కేంద్ర సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ కలకుంట వెంకట రామానుజాచార్యులు, డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లయిస్ ఇట్టబోయిన శ్రీనివాస్, డిటి దేవనాయక్, ఎమ్మారై సింగారం సాయిబాబా, ఏఈఓ కన్నయ్య, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## కోర్టుకు పోయినోళ్ళకే ఇందిరమ్మ ఇళ్ళు?

**నడికూడ, (ప్రభాతవార్త**
మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ అసంపూర్తిగా ఉండడంతో పూర్తి



చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో ఇప్పటికే కొందరి ఇళ్ళు తీసేసి రోడ్డు వేయడంతో వారికి న్యాయం జరగలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అద్దె ఇంట్లో ఉంటూ నివసిస్తున్నారు. అయితే అసంపూర్తిగా ఉన్న రోడ్డు విస్తరణ పూర్తిచేసేందుకు ఎమ్మెల్యే ఆదేశాలతో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు గ్రామంలో సర్వే చేసినట్టుగా సమాచారం. రోడ్డు విస్తరణ లో కొందరు భాధితులు కోర్టు నుంచి ఆర్డర్ తీసుకురావడంతో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి రోడ్డు విస్తరణ పూర్తి చేయనున్నట్లుగా సమాచారం. ఇప్పటికే నష్టపోయిన కొందరు బాధితులకు ఎలాంటి న్యాయం జరగకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో సమన్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## పేదలను ఆదుకోవడానికే సీఎం సహాయనిధి

**బచ్చన్నపేట, మే29 (ప్రభాతవార్త):**
పేదలను ఆదుకోవడానికే సీఎం సహాయ నిధి అని కట్కూర్, విఎస్ఆర్‌నగర్ గ్రామాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, వంగ సురేందర్‌రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్ష కొమ్మూరిప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బచన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన గాగిల్లాపురం సత్తయ్య రూ.60వేలు, విఎస్ఆర్ గ్రామంలో ఎదు కనకయ్య రూ.60వేలు, రెడ్డెం నర్సవ్వ రూ.20వేల విలువైన చెక్కులను అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత నందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాదిమంది పేదలకు వైద్యసేవలకోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విఎస్ఆర్‌నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, దూలిమిట్ట పర్వయ్య, సంజీవరెడ్డి, రెడ్డెం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు .



# జనగామ వార్త

## రేషన్‌డీలర్లు సమయానికి బియ్యం పంపిణీ చేయాలి

### - ఎమ్మార్వో రామారావు

*తరిగొప్పుల, మే 29 ప్రభాతవార్త :*

ర్షాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం జూన్, జులై ,ఆగస్టు నెలలకు సంబంధించిన సన్నబియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులకు జూన్




నెలలోనే అందిస్తుందని, లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామారావు అన్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆయన రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు అందించాల్సిన మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని జూన్ నెలలోనే పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రేషన్ డీలర్లు అందరూ ప్రజా పంపిణీ దుకాణాల్లో అందుబాటులో ఉండి లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆంధ్రయ్య, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

*బచ్చన్నపేట, మే 29 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని విత్తన డీలర్‌షాపులలో ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం, శివశంకర్ ఫర్టిలైజర్స్, ఎస్వీ అగ్రి మాల్, మన గ్రోమోర్‌కేంద్రం బచ్చన్నపేటలో టాస్కోఫోర్స్ టీం సభ్యులైన మండల వ్యవసాయ అధికారి, మండలరెవెన్యూ అధికారి, పోలీస్ ఆఫీసర్స్ విత్తనషాపుల తనిఖీలలో పాల్గొని రికార్డులను పరిశీలించారు. ఈ పరిశీలనలో స్టాక్ అండ్ ప్రైస్ బోర్డు డిస్ప్లే చేయవలసిందిగా సూచించారు. స్టాక్ రిజిస్టర్లలో విత్తన నిల్వలను ప్రతిరోజు నమోదును, భౌతికనిల్వలతో స్టాక్ రికార్డు నిలువలతో పరిశీలించారు. పత్తి విత్తనాలను విడిగా లేదా చిరిగిన సంచులలో అమ్మవద్దని సూచించారు. విత్తనాలకు సంబంధించిన ఇన్వాయిస్ కాపీలను తప్పకుండా భద్రపరచుకోవలని, ప్రతి విత్తనాలు ప్రభుత్వం సూచించిన ధరలకు మాత్రమే అమ్మవలెనని, ప్రతిరైతుకు బిల్లులు ఇవ్వాలని వాటిపై సంతకం తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు విత్తన, ఎరువుల నిల్వలను మండల వ్యవసాయ అధికారికి సమర్పించాలని తెలిపారు. రైతులందరూ రిజిస్టర్డ్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనవలెనని, బిజి త్రీ నిషేధిత పత్తివిత్తనాలు కొనవద్దని, ఎవరైనా నిషేధిత పత్తి విత్తనాలు కానీ లూజ్ విత్తనాలు అమ్మినట్లయితే సీడ్‌యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వారు హెచ్చరించారు.




# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని, వివిధ శాఖల తరపున స్టాల్స్ లను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్‌ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు.అగ్నిమాపక ఇంజన్ లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మోలిక సదుపాయాలను కల్పించాలని, అమరవీరుల స్థూపం, స్టేజ్, పూలమొక్కల ఏర్పాటు, అలాగే వాటి అలంకరణ, తివాచీలను, బ్యారికేడ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అదే విధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగా రాజీవ్‌యువ వికాసం పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, బ్యాంకు లింకేజ్ కింద అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు.ఈ సన్నాహక సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో మన్సూర్, జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్ రావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్ హుస్సేన్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, మే 29 ప్రభాతవార్త :*

జిల్లాలో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3నుంచి 13వరకు జరిగే పది సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఏర్పాటు చేయగా, మొత్తం 74మంది విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30గంటల నుంచి 12:30గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యంవంటి అన్నిమౌలిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్‌లు, ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్ ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు చేరవేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డీఈఓ భోజన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జీసీడీఓ గౌసియా బేగం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రం సందర్శించిన డీఈవో భోజన్న

*జనగామ టౌన్, మే 29 ప్రభాతవార్త :*

జనగామ మండల విద్యావనరుల కేంద్రంలో ఉన్న ప్రత్యేక అవసరాలు పిల్లల కొరకు నిర్మించిన భవిత కేంద్రమును జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) దర్శనం భోజన్న గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా భవితకేంద్రంలో జరుగుచున్న సివిల్‌వర్క్స్‌ను ఆయన పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలుసూచనలు చేసి నిర్మాణం వేగవంతం చేయాలని, పాఠశాలలు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాల పిల్లలపట్ల మానవతా దృక్పథంతో ఉండాలని వారికి అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వాటిని వినియోగించుకుని ప్రత్యేక బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పక్కనే ఉన్న జిల్లా పరిషత్ బాలికల పాఠశాల భవనమును పరిశీలించి మధ్యలో ఆగిపోయిన భవన నిర్మాణ పనులను కలెక్టర్‌దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం పూర్తిచేయుటకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గురజాల శంకర్‌రెడ్డి, శోభారాణి పుష్ప, సిఆర్పియాదయ్య, కాంట్రాక్టర్ నరసింహులు పాల్గొన్నారు.



# ఏసిపిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు

నర్సంపేట, మే 29,(ప్రభాతవార్త)

ఏసిపిని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కలిశారు.ఏసిపిని శాలువా బొకేతో రాష్ట్ర జిల్లా మండల టౌన్ సభ్యులు సన్మానించారు.గురువారం నర్సంపేట పట్టణ కేంద్రంలో ఏసిపిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్, భూపతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నర్సంపేట కేంద్రంలో తెలంగాణ ఉద్యమము 2001 నుండి ప్రారంభమై 2008 వరకు తెలంగాణఉద్యమాన్ని గ్రామ పట్టణ జిల్లా కేంద్రాలలో బలోపేతం చేసి ఉద్యమాన్ని ఉధృతపరుస్తూ విద్యార్థి వ్యాపారస్తులు రైతులు కార్మికులు కర్షకులు రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను సమీకరించి 1969 తెలంగాణ సాధించలేదని 2001 ప్రారంభమైన ఉద్యమంతోనే తెలంగాణ



సాధించాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను సమీకరిస్తూ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలుస్తూ నాటి యూనివర్సిటీ నందు విద్యార్థి విభాగంలో పనిచేసి 2001 లో ప్రారంభమైన ఉద్యమానికి అన్ని విధాలుగా ప్రజలను సమీకరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లామని, రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సహకారంతోనే తెలంగాణ వచ్చిందని తెలంగాణ తెచ్చిన ఉద్యమకారులను పది సంవత్సరాలు పరిపాలించిన నాటి ప్రభుత్వం విస్మరించిందని ఇదే విధంగా రాష్ట్రంలో ఏర్పడ్డా ప్రభుత్వం అధికారంలో కొస్తే తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలము ఇల్లు నిర్మాణం ప్రశంసపత్రంతో పాటు తెలంగాణ ఉద్యమకారులుగా ప్రకటిస్తామని మేనిఫెస్టోలో చేర్చారని ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు అయినా కూడా ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల టౌన్ బాధ్యులు సంగం మహేందర్, కొర్ర గవర్‌సింగ్, మిట్టపల్లి అంజయ్య, రాములు, రాజశేఖర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

నర్సంపేట, మే 29, (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు.గురువారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పెళ్లిరోజు సందర్భంగా వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గాజుల రమేష్, బైరి మురళీ, పూలుగుల మాధవరెడ్డి, కొయ్యేడి సంపత్, రామగోని శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మే 29, (ప్రభాతవార్త)



రైతులను మోసం చేస్తున్న నకిలీ విత్తనాల వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా ఇంచార్జి వంగ రవియాదవ్ అన్నారు. గురువారం నర్సంపేట ఆర్డీవో, తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి లేని విత్తనాలు, పురుగుమందులు విక్రయించకుండా తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ లేని షాపులను సీజ్ చేయాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి రైతన్నలకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కు అశోక్, సిలువేరు రవీందర్, కీసరి మొగిళి, దనసరి అఖిల్, ఈసం సురేష్, రైతులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

దుగ్గొండి, మే 29, (ప్రభాతవార్త)



రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతిలో లభించే ఆకు కశాయాలతో వ్యవసాయం సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయని వరంగల్ డట్ సెంటర్ శాస్త్రవేత్త నాగభూషణం అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు తక్కువ పెట్టుబడితో వ్యవసాయం సాగు చేసి ఎక్కువ లాభాలు పొందాలన్నారు. విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. భూసారం పెంపుకోసం పశువుల పేడ వేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. సాగునీటిని వృదా చేయవద్దన్నారు. రైతులు పంట మార్పిడి చేయాలన్నారు. పచ్చిరొట్టె తప్పకుండా వేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తే తప్పకుండా రశీదు పొందాలన్నారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈవో హనుమంతు, హార్టికల్చర్ విద్యార్థులు నాగశ్రీ, మాధవి, భార్గవి, సీఈవో బిక్షపతి, రాజబాబు, రైతులు పాల్గొన్నారు.

## మిని స్టేడియంలో పిచ్చి మొక్కల తొలగింపు

నర్సంపేట, మే 29, (ప్రభాతవార్త)



నర్సంపేట మిని స్టేడియంలో పిచ్చి మొక్కలను గురువారం తొలగించారు.జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టివిఎల్.సత్యవాణి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపల్ కమిషనర్ సహకారంతో గురువారం ఉదయం మినిస్టేడియం నర్సంపేటలో ఓపెన్ జిమ్ మరియు వాకింగ్ ట్రాక్ పరిసరాలలో మున్సిపాలిటీ సిబ్బందితో అసౌకర్యంగా ఉన్న చిత్తడిని శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, స్టేడియం ఇన్చార్జి రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1న నర్సంపేటలో సదస్సు

నర్సంపేట, మే 29, (ప్రభాతవార్త)

మావోయిస్టులపై జరుగుతున్న ఆపరేషన్ కగర్ వెంటనే నిలిపివేయాలంటూ జూన్ 1న పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు ఐఎఫ్టియు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం, ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిళి ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం పట్టణంలోని సిపిఐఎంఎల్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్య భారతదేశంలోని అటవి సంపదను బహుళజాతి సంస్థలకు కట్టపెట్టాలనే ప్రధాన లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో మావోయిస్టులను అంతమొందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న క్రూరమైన హత్యలను ఖండించాలని ఆదివాసి జాతి సంపదను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశంలోని ఆదివాసీలపై మారణకాండను కొనసాగిస్తున్న మోడి, హమీద్‌షా విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వెంటనే ఆపరేషన్ కగర్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతిచర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం నిర్వహించే సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొర్ర ఆనంద్, ఈర్లపైడి, నాయకులు భూమ అశోక్, ఈరెల్లి రామ్‌చందర్, శివరాత్రి కుమారస్వామి, బర్ల గౌరన్న, కడారి సురేష్, కొమ్ముక రవి, బానోతు రాజు, బానోతు బాలులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వైద్యశాలను అప్‌గ్రేడ్‌చేయాలి

నల్లబెల్లి, మే 29, (ప్రభాతవార్త)



నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను 24/7 వైద్య శాలగా అప్‌గ్రేడ్ చేసి మండల ప్రజలకు వైద్యపరంగా ఆదుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, జిల్లా కలెక్టర్ సత్యశారదకు సబ్‌పోస్టాఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37909 జనాభా కలిగిన మండలం 29 గ్రామపంచాయతీలు, గిరిజన గ్రామాలు కలిగిన ఈ మండలంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్య సేవలను అప్‌గ్రేడ్ చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ బొమ్మకంటి అనిల్, సుభాష్, బంక సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె పుట్టిన రోజున గ్రామపంచాయతీ సిబ్బందికి రేమాండ్స్ దుస్తుల అందజేత

నర్సంపేట, మే 29, (ప్రభాతవార్త)



ఎన్నో సంవత్సరాల నుండి నిత్యం గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బందిలో ఒకరైన కడగండ్ల యాకయ్య(చిన్ని)కి ఆర్టీసి ఉద్యోగి, గ్రామ ఉద్యోగుల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గొలనకొండ వేణు చైతన్య ప్రథమ కుమార్తె గొలనకొండ సహస్ర పుట్టిన రోజును పురస్కరించుకొని రేమాండ్స్ దుస్తులను అందించి ఆదర్శంగా నిలిచారు.

# జవహర్ నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**కాలనీలో రాజ్యాంగ పరిరక్షణ**

**పాదయాత్ర నిర్వహణ**

**రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే**

*భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని 8, 27 వార్డులైన జవహర్ నగర్ కాలనీ లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు కాలనీ వాసులు, నాయకులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేసి, అక్కడున్న నాయకులు, ప్రజలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం



ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. కాలనీలో యాత్ర మధ్యలో పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.!!!జవహర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే......జవహర్ నగర్ కాలనీలో పాదయాత్రలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుండి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. పోచమ్మ ఆలయంలో మంచి నీటి బోరు మోటారును స్విచ్ఛాన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే......జవహర్ నగర్ కాలనీలో పాదయాత్రలో భాగంగా కాలనీలోని పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ నిధులు రూ.2 లక్షల వ్యయంతో వేసిన మంచి నీటి బోరు మోటారును స్విచ్ఛాన్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు మంచి నీటి ఇబ్బంది లేకుండా చూడటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.




## అవతరణ ఉత్సవాలను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో జూన్ 2న ఎండి క్వార్టర్స్ సుభాష్ కాలనీ స్టేడియం నందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏరియా జనరల్ మేనజర్ ఏనుగు. రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లోనీ కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా ఉన్నతాధికారుల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జియం మాట్లాడుతూ... జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా స్టాల్స్, ఫోటో గ్యాలరీ, తెలంగాణ రన్, ఏర్పాట్లు చేయాలని మరియు కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, ఏరియా ఇంజనీర్ ఎం. ఎర్రన్న, ఏజీఎం ఐఈడి జోతి, డీజీఎం సివిల్ రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన ఛాంబర్లో పౌర సరఫరాలు, డిఎం, జిల్లాలోని అన్ని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాలలో నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం దిగుమతి కొరకు హమాలీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం స్వీకరించినట్లు మిల్లర్లు ఇవ్వాల్సిన అంగీకార పత్రాలను వెంటనే అందజేయాలని తెలిపారు. అధికారులు నిరంతరం మిల్లులు తనిఖీ చేస్తూ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారును ఆదేశించారు . ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ్ ఎన్ జిఓ ఆధ్వర్యంలో సంసిద్ధత మేళ..

*కాటారం, మే 29, ప్రభాతవార్త*

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత మేళ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల అభివృద్ధి గురించి తల్లుల ముందే పిల్లలతో చేయిస్తూ చూపించారు. దీని ద్వారా పిల్లలకు ఆట,పాటల ద్వారా విద్య నేర్పించవచ్చని పిల్లలచే చేయిస్తూ చూపించారు. దీనితో పిల్లల తల్లులకు పిల్లలకు మంచి అవగాహన కలుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమం గంగారం కమ్యూనిటీలో జరిపించినట్లు తెలిపారు. ప్రథమ ఎన్ జిఓ కోఆర్డినేటర్ జి. సమ్మయ్య, ఆర్ బిఎస్ కే హెల్త్ అధికారి, సూపర్వైజర్ వీణ, అంగన్వాడీ టీచర్లు సిహెచ్. సులోచన, ఎస్. పుష్పలత, పి. సునీత, అంగన్వాడి హెల్పర్లు సిహెచ్. సారక్క, పి. సుగుణ, కే.పద్మ, తల్లిదండ్రులు, కిశోర బాలికలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాల్లో నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవు

**ఈడీఎం శ్రీకాంత్**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*




మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

## రాజమ్మ కుంట ను పరిశీలించిన ఐబిఈఈ బసవ ప్రసాద్ గౌడ్


*గణపురం మే 29 ప్రభాతవార్త*



మండలంలోని నగరంపల్లి శివారు రాజమ్మ కుంట పరిధిలో అక్రమంగా సింగరేణి ఓసి3 మట్టి డంపింగ్ ను భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండా సింగరేణి అధికారులు మట్టి డంపు చేసి రాజమ్మ కుంటను ధ్వంసం చేస్తున్నారని స్థానిక రైతులతో ఈఈ చర్చించారు. చెరువు కట్టను, మత్తడి ధ్వంసం అయినట్లు గుర్తించారు. కుంట ధ్వంసంపై సింగరేణి అధికారులతో మాట్లాడే ప్రయత్నం చేయగా వారు అందుబాటులోకి రాలేదు .సింగరేణి చర్యలతో 49 ఎకరాల ఆయకట్టు నిర్వీర్యం అయ్యిందన్నారు. నీటి వనరుల ధ్వంసంపై హైకోర్టు లో కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఈ వెంట గణపురం ఏఈలు సమ్మరావు, మహేందర్, నగరంపల్లి రైతులు ఉన్నారు.

## లక్ష్యసాధన దిశగా పయనించాలి

*భూపాలపల్లి, మే 29, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో శనివారం జిఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత సంబంధించి అన్ని గనుల మేనేజర్స్, షిఫ్ట్ ఇంచార్జి లతో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. సంస్థ నిర్దేశించిన ప్రకారం లక్ష్యాలను సాధించేందుకు అందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఎస్ డి ఎల్ యంత్రముల పనిగంటలు పెంచాలని ఆయన సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆయన అధికారులకు, ఉద్యోగులకు తెలియజేశారు. నూతనంగా విధుల్లోకి చేరిన జెఎంటి లు సీనియర్ అధికారులను చూసి వారు రక్షణతో కూడిన పని ప్రదేశాలను పరిశీలిస్తూ ఎలా చేయాలో నేర్చుకొని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని వృత్తిలో నైపుణ్యత సంపాదించుకోవాలని ఆయన కోరాడు. కార్మికులు తప్పనిసరిగా కార్మికులకు ఇన్సెంటివ్ రావాలంటే నిర్దేశించిన టన్నుల బొగ్గు రవాణ జరిగేలా చూడాలని కార్మికులు 22 రోజులకు తగ్గకుండా హాజరు అయ్యేలా చూడాలని జియం కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కవింద్ర , కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య ,ఏజీఎం జ్యోతి,కేటీకే వన్ గ్రూపు ఏజెంట్ వెంకటరమణ, మరియు అన్ని విభాగాల అధికారులు, నూతనంగా చేరిన జేఎంటీలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

*చిట్యాల, మే 29 ప్రభాతవార్త:*



మండలంలోని గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన మంచిక కొమురయ్య పాడి గేదె విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. గ్రామానికి చెందిన పంచిక కొమురయ్య పాడి గేదే బింగి తిరుపతి భూమి దగ్గర కు పశు గ్రాసం కోసం వెళ్ళింది. అక్కడ ఉన్న ట్రాన్స్ఫర్మర్ కు తగిలి పాడి గేదే విద్యుత్ శాఖకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనతో తనకు రూ 60 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు కొమురయ్య విలపిస్తూ చెప్పాడు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి తనకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# జిల్లాలో 1.67మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

**-రెండు,మూడు రోజుల్లో పూర్తికానున్న ధాన్యం కొనుగోళ్లు**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 1.67మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేశామని మరో రెండు, మూడు రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను పూర్తిచేస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ అన్నారు. గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాల అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్‌ల ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ జిల్లాలో గతేడాది కంటే ఈ యెడాది నాలుగు



రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి వచ్చిందని అందుకు అనుగుణంగా జిల్లాలో 239కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించామని ఇంకా 3600మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే మిగిలి ఉందన్నారు. జిల్లాలో సీడ్స్ డీలర్‌లతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించామని కల్తీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా, డిఏపి తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పనులు వేగంగా పూర్తిచేస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రొసిడింగ్ కాపీలు మంజూరు చేస్తామని, భూభారతి, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా జిల్లాలోని దంతాలపల్లి మండలంలో 627ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో 225సాదాబైనామాలు ఉన్నాయని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నూతన చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే పిడియాక్టు నమోదు చేస్తామని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ నుండి జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతుల నుంచి యాసంగి ధాన్యం 66,030మెట్రిక్ టన్నుల కొనుగోలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



యాసంగి ధాన్యం కొనుగోలు ఇప్పటి వరకు 66,030 మెట్రిక్ టన్నులు రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.యాసంగి దాన్యం కొనుగోలుపై గురువారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10,833 మంది రైతుల నుండి ఇప్పటి వరకు 66,030 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు విలువ 153.19 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.30 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత సంవత్సరం ఇదే సీజన్ లో 39,675 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గత సంవత్సరం సీజన్ కంటే ఈ సంవత్సరం సీజన్ లో 26355 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఈ సీజన్ లో ధాన్యం కొనుగోలు గణనీయంగా పెరిగినట్లు ఆయన స్పష్టం చేశారు.

# బీసీ సంక్షేమ సంఘం 2వ వార్డు ఇన్చార్జి నియామకం

*హుజూర్‌నగర్ టౌన్,మే29,ప్రభాతవార్త:*

జాతీయ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లోని 2వ వార్డ్ ఇన్చార్జిగా కొత్తూరి బ్రహ్మచారి ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమసంఘం నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు బీసీ భవన్లో నియామకపత్రం గురు వారం అందజేశారు.అణగారిన వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినఅనేక సబ్బండ కులాలు నేటికీ అసెంబ్లీ, పార్లమెంట్ లో అవకా శం లేకుండా పోయింద న్నారు. జనాభా దామషా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమాన సంక్షేమం తో పాటు ప్రాతినిధ్యం కల్పించా లన్నారు. గడపగడ పకు వెళ్లి బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారిని చైతన్య పరుస్తూ ఉద్యమాలకు సిద్ధమవుతు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమసంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి,కాలువ వెంకటేశ్వర్లు, యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కోలపాటి వెంకటేశ్వర్లు, కర్నే కృష్ణ, అన్నదానం గోపి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# గురవయ్య కాంగ్రెస్‌కు చేసిన సేవలు ఎనలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ మే 29 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దివంగత మాజీ కౌన్సిలర్, గౌడ సంఘ నాయకుడు యరగాని గురవయ్యగౌడ్ చేసిన సేవలు ఎనలేనివని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి య ం ం గ ా ని నాగన్నగౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. గురువారం జరిగిన యరగాని సంతాపసభలో పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సింగిల్ విండో డైరెక్టర్‌గా, కౌన్సిలర్‌గా పనిచేసి ప్రజాసేవలో ముందు న్నారని, అనుకోకుండా అనారోగ్యంతో గురవయ్య మరణించడం బాధాకరమన్నారు. స్నేహానికి ఎంతో విలువిచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గొప్ప మిత్రుడు తమ మధ్య లేకుండా పోవడం ఎంతో బాధను కలగజేస్తుందని మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఎస్‌కె.మన్సూర్ అలీ, మాజీ డిసిసి కార్యదర్శి అయిల వెంకన్నగౌడ్‌లు అన్నారు. గురవయ్య కుమారులు నవీన్, హరీష్‌లను సోదరులు శ్రీనివాస్,సత్యంతోపాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పా రు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ వల్లపుదాసు కృష్ణగౌడ్, బెల్లంకొండ అమర్,వట్టికూటి మహేష్‌గౌడ్, ఎస్‌కె. సైదా మేస్త్రి,కోలపూడి యోహాన్,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,మేళ్లచెరువు ముక్కంటి,గుండు సామ్యేల్‌గౌడ్,కుక్కడపు బాలకృష్ణ,కుక్కడపు మహేష్‌గౌడ్,చిన్నం శ్రీనివాసరా వు,పిట్టల రవి,నర్సింగ్ సతీష్,ములకలపల్లి జగన్,పంగ సిద్ధు,బంటుసైదులు,వీరారెడ్డి,కందుల వెంకన్న,వీరారెడ్డి,కంకణాల పుల్లయ్య,పండ్ల హుస్సేన్‌గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ ల పై అక్రమణలు తొలగింపు

*గరిడేపల్లి,మే29,ప్రభాతవార్త:*

గరిడేపల్లిచీమండల కేంద్రం లో మిర్యాలగూడ-కోదాడు ప్రధాన రహదారి ఫుట్‌పాత్ లపై ఉన్న ఆక్రమణలను గురువారం పోలీసులు తొలగించారు. రహదారి వెంట ఉన్న దుకాణదారులంతా ఫుట్‌పాత్ లపై ఎలాంటి వ్యాపారాలు నిర్వహించవద్దని వ్యాపారస్తులకు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.రహదారిపై ఎక్కడపడితే అక్కడ ద్విచక్ర వాహనాలను ఉంచరాదని ఆయన సూచించారు.వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.కారు నడిపేవారు సీట్ బెల్ట్ ఉపయోగించాలని,డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడవద్దని ఆయన సూచిం చారు.ద్విచక్ర వాహనదారులు యూటర్న్ వద్ద, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. రోడ్డుపై ప్రమాదాలను నివారించడంలో ప్రజలు పోలీసులకి సహకరించాలని కోరారు. ఆర్టీసీబస్సులను బస్టాండ్ వద్ద ఆపాలని, పోలీస్‌స్టేషన్ వద్ద ఇకనుంచి ఆపవద్దని ఆర్టీసీ డిపో మేనేజర్లకు సమాచారం పంపినట్లు ఎస్సై తెలిపారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లకు కూడా ఇకనుంచి బస్సులు ఆర్టీసీ బస్ స్టేషన్ వద్దనే ఆపాలని సూచనలు చేశారు.కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సురేష్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# మత రాజకీయాలతో దేశం విచ్చిన్నం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 29 ప్రభాతవార్త*

భారతదేశంలో మత రాజకీయాలతో దేశంలో కొన్ని వర్గాల మధ్య సంఘర్షణలు పెరిగి దేశం విచ్చిన్నం అయ్యే పరిస్థితి పెరుగుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. గురువారం పార్టీ డివిజన్ కమిటి సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపిప్రభుత్వం 3వసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఎంతో గొప్పగా రూపొందించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు దుగ్గి బ్రహ్మం,షేక్ యాకూబ్,వట్టెపు సైదులు,హుజూర్‌నగర్, మఠంపల్లి మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్,మాలోతు బాలునాయక్, నాయకులు శీలంశ్రీను,ఎలక సో మయ్యగౌడ్,తుమ్మల సైదయ్య,అంబటి భిక్షం ,తుమ్మకొమ్మ యోనా,సుశీల,రేపాకుల మురళి,తురక వీరయ్య,చిన్న ం వీరమల్లు,పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,జుట్టుకొండ కళ మ్మ,యానాల సోమయ్య,బజ్జుల సైదులు,అర్జున్,శీలం వెంకన్న,దిద్దుల వెంకటేశ్వర్లు, నకినబోయిన శంభయ్య,మీసాల వీరబాబు,ఎస్‌కె.జానీ,చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు,పంగ వెంకటి,చింతకాయల మల్లయ్య,ముసిని శంభయ్య,కిశోర్,భిక్షం,ఖాసిం,ఎస్‌కె.సైదా తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

*గంగారం మే 29ప్రభాతవార్త*



గంగారం మండల కేంద్రంలో లో సిద్దబోయిన కోటమ్మాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు ను గురువారం పంచాయితీరాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసారి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గంగారం మండలం లో మొత్తం 350 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని పైలెట్ గ్రామాలు కోడిసలమిట్టా పందెం లో ఇంటి పనులు జరుగుతున్నాయని.మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా పనులు చేసుకోవాలని ప్రతి వారానికి ఒక్కసారి బిల్లులు మంజూరు చేస్తున్నాము అని అన్నారు మిగతా లబ్దిదారులకు కూడా త్వరలోనే అందజేస్తామని ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్కరి కి అన్ని పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు అనంతరం మండల వ్యాప్తంగా 28 కళ్యాణాలక్ష్మి ్మి చెక్కుల ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు,కొత్తగూడ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య,మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు, మాజీ జడ్పిటిసి ఈసం రామ మాజీ వైస్ ఎంపిపి మూడీగా వీరభద్ర పోతయ్య, డిఎస్పీ,తిరుపతి రావు,సిఐ సూర్యప్రకాష్,ఏస్ ఐ రవికుమార్ ,ఎంపిడిఓ అప్పారావు తహసిల్దార్ బాలకిషన్ కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగం అభివృద్ధికి టిపిటిఎఫ్ నిరంతర పోరాటం

*గార్ల, మే29 ప్రభాతవార్త:*




ఎన్నో సవాళ్ళు ఎదురైనా సంఘం సిద్దాంతాలకు కట్టుబడి విద్యారంగాన్ని పేదవిద్యార్థులకు చేరువచేయడమే కాక విద్యారంగం అభివృద్ధికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరెషన్ (టిపిటిఎఫ్) నిరంతరం పోరాటాలు సాగిస్తుందని టిపిటిఎఫ్ మండల కమిటి తెలిపింది. టిపిటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సీనియర్ ఉపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు సంఘం మండల కమిటి నాయకులతో కలిసి సంఘం జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు బాధ్యతలకై నిలబడు హక్కులకై కలబడు అనే నినాదంతో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్, సమాజప్రగతిని దృష్టిలో పెట్టుకొని సంఘం పోరాటాలు సాగిస్తుందన్నారు. సామాజిక న్యాయానికి ప్రతీకగా బాధ్యతలకి రూపకల్పనగా ఉపాధ్యాయులు నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు గుగులోత్ బాలాజీనాయక్, అజ్మీర సామ, వజ్రం నాగేశ్వరావు, తదితరులున్నారు.

## నేడు బయ్యారం సొసైటీ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కుల పంపిణీ

*బయ్యారం,ప్రభాత వార్త,మే 29.*

బయ్యారం ప్రాథమిక సహకార సంఘంలో శుక్రవారం ఉదయం 9:00 గంటలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబాకర్ (45) చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ (61) చెక్కులు లబ్ధిదారులకు మొత్తం 106 చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందనీ కావున బయ్యారం, గంధంపల్లి కొత్తపేట, సింగారం,నామలపాడు, సంతులాలు బోడు తండా, జగ్గు తండా, చర్లపల్లి, ఇర్సులాపురం, రామ గుండాల, కంబాలపల్లి, కారుకొండ, మిర్యాలపెంట, , ఇసుక మీది, కస్తూరి నగరం, కొత్తగూడెం,వెంకట్రాంపురం, బాలాజీ పేట, ఉప్పలపాడు, నర్సా తండా గౌరారం, గురిమళ్ళ గ్రామ పంచాయతీలకు చెందిన లబ్ధిదారులు సకాలంలో బయ్యారం సొసైటీ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై చెక్కులు తీసుకోవాలని బయ్యారం తహసీల్దార్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

*నల్లబెల్లి, మే 29, ప్రభాతవార్త*



వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటర్‌కు వైర్లు తగిలిస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన మాందాటి లక్ష్మణ్‌రెడ్డి(18) గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వైర్లు తగిలిస్తుండగా ప్రమాదవశాత్తు కాలికి విద్యుత్ వైరు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కన్నుల పండుగగా పెద్దమ్మతల్లి బోనాల వేడుకలు

*చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో పెద్దమ్మతల్లి బోనాల వేడుకలు గురువారం కన్నుల పండుగగా జరిగాయి. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు తమ ఆరధ్య దైవమైన పెద్దమ్మతల్లి వేడుకలు చేపట్టారు. రెండు రోజుల పాటు కొనసాగుతున్న ఈ వేడుకల్లో భాగంగా ముదిరాజ్ కులస్తులు బోనాల వేడుకలు నిర్వహించారు. ముదిరాజ్ కుటుంబం నుండి మహిళలు పిల్లా పాపలంతా బోనాలు ఎత్తుకొని పెద్దమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా తమ ఇష్టదైవమైన పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించారు. అంతకు ముందు డప్పుచప్పుల్లు నృత్యాలతో ముదిరాజ్ కులస్తులు సందడి చేశారు. అనంతరం గ్రామ ముదిరాజ్ కుల పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా వచ్చిన వారంతా పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు.

## నెక్కొండ సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మారం రాము

*నెక్కొండ, మే 29, ప్రభాతవార్త*



నెక్కొండ సొసైటీ చైర్మన్‌గా మారం రాము బాధ్యతలు చేపట్టారు. గత కొద్దీ రోజులుగా పిఏసిఎస్ సొసైటీలకు స్పెషల్ ఆఫీసర్ పాలనను విధిస్తూ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము హైకోర్టును ఆశ్రయించగా స్పెషల్ ఆఫీసర్ పాలనను రద్దు చేస్తూ చైర్మన్‌గా రామును కొనసాగాలని 6నెలల గడువు పెంచుతూ కోర్టు ఉత్తర్వులు జారీ చేశాయి. గురువారం చైర్మన్‌గా రాము బాధ్యతలు స్వీకరించారు. వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు సంఘని సూరయ్య తెలియజేశారు. కొమ్ము రమేష్ యాదర్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, రావుల భాస్కర్ రెడ్డి, మెండే వెంకన్న, దొడ్డ విజయ్, కారింగుల సురేష్, దేవనబోయిన వీరభద్రయ్య, సొసైటీ డైరెక్టర్లు లావుద్య యాకుబ్, సొరపు శ్రీనివాస్, రెడ్డబోయిన కుమారస్వామి, జంగిలి లక్ష్మీ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులకు లేదు

*నెక్కొండ, మే 29, ప్రభాతవార్త*



అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులకు లేదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద కోర్పోల్, చిన్న కోర్పోల్, నాగారం, ఇంటికన్నె ప్రజల ఏళ్ల నాటి కలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. నాగారం ఇంటికన్నె మధ్యలోని వట్టేవాడుపై 18.60కోట్ల రూపాలయతో చెక్‌డ్యాం మరియు బ్రిడ్జి నిర్మిస్తున్నారన్నారు. పెద్దకోర్పోల్ మరియు చిన్నకోర్పోల్ మధ్యలోనే వట్టేవాగుపై 3.86 రూపాయలతో చెక్‌డ్యాం నిర్మిస్తున్నారన్నారు. నెక్కొండ ఊరచెరువు దిగువన ఉన్న రైతులకు 2 పంటలకు నీటిని అందించాలనే సంకల్పంతో 16 లక్షల రూపాయలతో నూతన ఏర్పాటు చేశారన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఎలక్షన్ ముందు గతంలో పనికిరాని కాగితాలు పట్టుకొచ్చి జీవోలు తెచ్చినమని కొబ్బరికాయలు కొట్టి ఆటువైపు తిరిగిచూడని నాయకులు మీరా మా నాయకున్ని విమర్శించేది అని అన్నారు. ఎలక్షన్ ముందు మంత్రులను పట్టుకొచ్చి హడావుడి చేసిన మీకు చిత్తశుద్ధి ఉంటే మా నాయకుడు చేసే పనిని అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ప్రజలు బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెబుతారని ఇకనైనా ఆరోపణలు మాని మా నాయకుడు దొంతి మాధవరెడ్డి చేస్తున్న అభివృద్ధిని స్వాగతించాలని అన్నారు.

## ఒకేదేశం ఒకే ఎన్నికకు ప్రతిఒక్కరు సహకరించాలి

*గార్ల, మే29 ప్రభాతవార్త:*



ఆర్థిక పెనుభ్రారం, దేశ ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని భారతదేశ ప్రధాని నరేంద్రమోడి ఒకేదేశం ఒకే ఎన్నిక కోసం తీసుకొస్తున్న జెమిలి ఎన్నికల బిల్లుకు ప్రతిఒక్కరు సహకరించి దేశప్రగతికి కృషిచేయాలని భారతీయ జనతాపార్టి మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ కోరారు. దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణ కార్యశాల కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో బిజెపి రాష్ట్రమైనార్టి మోర్చా కార్యదర్శి రావూక విమల్‌కుమార్ మండల నాయకులతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశంలో రాష్ట్రాలన్నింటిలో ఒకే సారి ఎన్నికలు జరగక పోవడంతో దేశంపై ఆర్థిక పెరుభారం పడి అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. జెమిలి ఎన్నికల బిల్లును ప్రతిపక్షాలు రాద్దాంతం చేస్తు ప్రజలలో తప్పుడు సమాచాన్ని తీసుకెళ్తు కుట్రలు చేస్తున్నారని, దేశ ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని దేశప్రగతి కోసం పార్టిలకు అతీతంగా సహకరంఇచాలని కోరారు. ఒకేదేశం ఒకే ఎన్నికపై జెమిలి ఎన్నికల బిల్లుకు ఉద్యోగులు, మేధావులు, విద్యావంతులు, ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎన్నికల సంస్కరణ బిల్లుపై వివరించి అవగాహన కల్పించి కోరారు. పార్టి ఇల్లందు నియోజకవర్గ కోకన్వీనర్ తోడేటి నాగరాజు, మండల సీనియర్ నాయకులు గుగులోత్ గణేష్ నాయక్, గుగులోత్ రాంబాబు, గోనే సాయికృష్ణ, వాంకుడోత్ వీర్యానాయక్, ఒట్టికోటి వీరస్వామి, దామర్ల సుబాష్‌చంద్ర, బాణోత్ హరికృష్ణ, పసుపులేటి వెంకటేశ్వర్లు, పసుపులేటి కోటేశ్వరావు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్లతో ఉద్యమాలను ఆపలేరు

*గార్ల, మే29 ప్రభాతవార్త:*

అక్రమ నిర్బందాలు, బూటకపు ఎన్‌కౌంటర్లతో ఉద్యమాలను ఆపలేరని న్యూడెమక్రసి జిల్లా నాయకులు గుగులోత్ సక్రు అన్నారు. కాచనపల్లి అమరవీరుల 34వ వర్ధంతి సందర్భంగా అంజనాపురం గ్రామసమీపంలో మంగిలాల్ అద్యక్షతన సక్రు, గోపాలపురం గ్రామంలో శంకర్ అద్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో గ్రామకార్యదర్శి సిహెచ్ గణేష్, మండల నాయకులు ఎం. వీరభద్రం పాల్గొని మాట్లాడారు. నిర్బందాలతో ఉద్యమాలను ఆపాలని, అక్రమ ఎన్‌కౌంటర్ల పేరుతో విప్లవకారులను చంపినా ఉద్యమాలు, వారి ఆశయాలన చంపలేరన్నారు. తొలుత అమరవీరుల జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళ్ళుల అర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్, మంగిలాల్, నాగ ప్రశాంత్, సాయి, శాంతి, రజిత, మాంగని, గోళ్ళ మాధవరావు, జంగాల పెంటయ్య, ఎర్రబోయిన రుక్మారావు, మట్టపల్లి వెంకన్న, ఆంగోత్ భిక్షపతి, జవ్వాజి సోమయ్య, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్ శాఖ నిరక్ష్యానికి మూగజీవుల మృత్యు ఘోష

### విద్యుత్ షాక్ తో 8 గేదలు మృతి

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 29*



విద్యుత్ అధికారుల నిరక్ష్యానికి 8 పాడి గేదెల మృతి చెందిన ఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది బాధితులు కాలేరు భాస్కర్, కాలేరు దేవేందర్, కాలేరు రమేష్, కాలేరు హరీష్, కాలేరు శివాజీ, రాజు, దేవేందర్, రాజశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో గురువారం ఉదయం తొమ్మిది గేదలు మేతకు వెళ్లి మృతి చెందాయని మంగళవారం రోజు ఈదురు గాలులు భారీ వర్షానికి పొలాల వద్ద ఉన్న మెయిన్ వైరు తెగి కిందపడిపోయిందని తాటి చెట్టు ఎక్కడానికి వెళుతున్న గౌడన్న గుండ్ల రామచంద్రు బుధవారం ఉదయం తెగిన విద్యుత్ వైర్లను గమనించి స్థానికంగా ఉన్న కాంట్రాక్టు విద్యుత్ సిబ్బంది రాజశేఖర్ కు తెలియజేశామని అయినా కూడా విద్యుత్ శాఖ వారు పట్టించుకోకపోవడంతో 7 లక్షల రూపాయల విలువగల పాడి గేదలు మృతి చెంది ఇంతటి సంఘటన జరిగి తీవ్ర నష్టం జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు ఈ సంఘటనకు విద్యుత్ శాఖ వారు పూర్తి బాధ్యత వహించి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారుబాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం విద్యుత్ శాఖ ఏఈ భార్గవి పాడి గేదలు మృతి చెందిన ఘటన ప్రదేశాన్ని విద్యుత్ శాఖ ఏఈ భార్గవి సందర్శించి బాధితులతో మాట్లాడారు సంస్థ తరఫున మృతి చెందిన గేదెలకు ఎక్స్‌గ్రేషియా కోసం కృషి చేస్తానని నిరక్ష ్యంగా వివరించిన విద్యుత్ కాంట్రాక్టు సిబ్బంది శేఖర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వేంకు ఆహ్వానం

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 29*

అంబేద్కర్ యువజన సంఘ కమిటీ సభ్యులు గురువారం రోజున ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మూడవ తారీఖున మండల కేంద్రంలో అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆహ్వానించారు అనంతరం పి ఎ సి ఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ఖాళీగా వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కాంపౌండ్ వాల్ నిర్మించాలని పలు సమస్యలపై వినతిపత్రాన్ని ప్రభుత్వ సలదారుకు అందజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం,బేతమల్ల చంద్రయ్య,గుజ్జునూరి బాబురావు,నాగేల్లి సుదీర్, గుజ్జునూరి వెంకన్న,బూర రజినీ కాంత్,మల్లెపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు



గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## కుటుంబానికి అండగా నిలిచిన పద్మశాలి కుల బాంధవులు

**కొత్తగూడ మే 29 ప్రభాత వార్త**

మండలంలో ఒకే కుటుంబం ఉండగా భరోసానిచ్చిన బాంధవులు..గంగారం మండలం తిరుమల గండి గ్రామం లోని ఒకే ఒక పద్మశాలి కుటుంబం గత 50 సంవత్సరాల క్రితం వచ్చి స్థిరపడగా, ఆ కుటుంబంలోని పెద్ద కుమారుడు ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా గురువారం నాడు తిరుమల గండి గ్రామానికి చేరుకొన్న తెలంగాణ ప్రాంత పద్మశాలి కుల బాంధవులు మీతో మేమున్నామంటూ 10వ రోజు కార్యక్రమానికి బియ్యం వితరణ జరిపారు. వారికి ఇద్దరు పిల్లల చదువులకు మేమే దగ్గరుండి భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు!!డాక్టర్ పరికిపండ్ల అశోక్ వారి కుటుంబానికి భరోసా ఇచ్చి స్వాంతన చేకూర్చారు. వివరాల్లోకి వెళితే గంగారం మండలం తిరుమల గండి గ్రామంలోని ముల్కా సారంగపాణి గత 50 సంవత్సరాల క్రితం బతుకుదెరువుకై, మండలం మొత్తంగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఒకే ఒక వ్యక్తిగా స్థిరపడ్డాడు. వారి పెద్ద కుమారుడు ముల్కా భాను ప్రకాష్ ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడంతో..ఇంటికి పెద్ద దిక్కు అయినా కుటుంబాన్ని సాకే వ్యక్తినీ కోల్పోవడంతో ఆ కుటుంబం పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది, విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా బాధ్యులు మరియు కొత్తగూడ మండల బాధ్యులు వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి మేమున్నామంటూ ధైర్యాన్ని నింపారు. వీరి ప్రయత్నానికి పలువురు అభినందనలు తెలిపి డమే కాక, అన్ని సామాజిక వర్గాలు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ పద్మశాలి కుల బాంధవులు కుసుమ రాజన్ బాబు, వెల్గండి వేణు, దేవులపల్లి రాజు, సుజాత, భవాని, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ను కలిసిన మాజీ ఎంపీటీసీ

**కేసముద్రం మే 29 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణారావును మండలంలోని నారాయణపురం గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంత సమస్యల గురించి విన్నవించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మండలాల విలీనంలో భాగంగా నారాయణపురం గ్రామాన్ని నెల్లికుదురు మండలం నుండి కేసముద్రం మండలంలో విలీనం చేయడం జరిగిందని, అనంతరం తమ గ్రామ రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని గత ఎనిమిది సంవత్సరాల నుండి గ్రామ రైతులకు రైతుబంధు రైతు భీమా పంట రుణాలు లేక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, మా గ్రామంలోని 43 సర్వే నెంబర్లలో 1827 ఎకరాలకు గాను ఇటీవల రెవెన్యూ అధికారులు సర్వే చేశారని, 1633 ఎకరాలు రైతులు ఖాస్తులో ఉన్నారని, మిగతా 194 ఎకరాలు ప్రభుత్వ పాఠశాలలు చెరువులు రోడ్లు ఉన్నవని, ఎంజాయ్మెంట్ నివేదిక ప్రకారము జూన్ 2 నుండి ప్రారంభం కానున్న భూభారతి నూతన చట్టంలో తమ గ్రామ రైతులకు ప్రత్యేక అవకాశం కల్పించి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని సి ఎస్ ను కోరినట్లు తెలిపారు .ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సిఎస్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.



## గ్రామాల్లో ఎలాంటి విపత్తులు జరుగుతే వెంటనే సమాచారం అందజేయాలి : తహసిల్దార్ రాజు

**కొత్తగూడ మే 29 ప్రభాతవార్త**

రోడ్ మార్గం లో నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న మరియు కల్వర్ట్ బ్రిడ్జి ల వైపు ప్రజలను ప్రయాణం చేయకుండ ఉంచాలని తాసిల్దార్ రాజు అధికారులకు సూచించారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ గా వర్ష పాతము ఉన్నప్పుడు ఉరుములు మెరుపులు వచ్చేటప్పుడు రైతులు మరియు ప్రజలు ఇంట్లోనే ఉండాలని వారికి గ్రామములో చాటింపు ద్వారా తెలుపవలెన్నారు. వరి ఇతర వ్యవసాయములో పంట నష్టం జరిగిన వెంటనే వ్యవసాయ శాఖ వారికి అట్టి వివరాలు తెలుపాలన్నారు. ప్రాణ నష్టం కాని, ఇతర సాదు జంతువులు ప్రాణ నష్టం జారిగేతే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. చెరువుల వద్ద గండి పడటం లాంటివి ఉంటే ముందస్తుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవలి గ్రామంలో ఎలాంటి విపత్తులు జారిగేతే వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామములో ఉన్న యువకులు నలుగురినీ గుర్తించి ఏమైనా నష్టం సంభవిస్తే వారి ద్వారా సమాచారం ఇచ్చేటట్లు గా వారి వివరాలు సేకరించి తగు ఏర్పాట్లు పంచాయతీ కార్యదర్శులు చేసుకోవాలి. ఈ సమావేశంలో ఎస్ హెచ్ ఓ ఇరిగేషన్ ఏఈ , ఎంపీ ఓ , ఆర్ ఐ మరియు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## జీలుగు విత్తనాల ధర తగ్గించాలి ఎం సి పి ఐ యు వినతి పత్రం

**గూడూరు, మే 29, ప్రభాతవార్త**

ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై రైతులకు అందజేస్తున్న జీలుగు విత్తనాల ధరను తగ్గించాలని అదేవిధంగా రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ కోరారు. ఈ మేరకు గూడూరు మండల వ్యవసాయ అధికారి ఎండి అబ్దుల్ మాలిక్ కు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గత మూడు రోజులుగా మండలంలో రైతులకు సబ్సిడీ మీద జీలుగ విత్తనాలు అందజేస్తున్నారని, అయితే ఇట్టి జీలుగు విత్తనాలు గత సంవత్సరం 30 కేజీల బస్తా రూ.1150 లకు అందజేసి ఇప్పుడు రూ. 2137లకు విక్రయిస్తున్నారని దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతు పండించిన పంటలకు కేవలం 60 నుండి వంద రూపాయలు క్వింటాలకు పెంచుతూ అవే పంటలకు విత్తనాల రూపంలో ప్రభుత్వం, వ్యాపారులు ధరలు పెంచి రైతుల నుండి దండుకుంటున్నారని నష్టపరుస్తున్నారని రైతుల దగ్గర అధిక ధరలు పెంచి దండుకుంటున్నారని, ప్రభుత్వం ఒకపక్క రైతును రాజు చేస్తామని చెబుతూనే మరొక పక్క రైతు నడ్డి విరిచే విధానం సరైనది కాదని అన్నారు. రైతులకు కల్తీ లేని విత్తనాలు అందించాలని, ఏజెన్సీ మండలంలో భూములు కలిగిన ప్రతి రైతుకు అవకాశం కల్పించాలని, నకిలీ ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంటలపై వచ్చే చీడపీడలపై అవగాహన కల్పించి అధిక దిగుబడులు వచ్చే విధంగా కృషి చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య పాల్గొన్నారు.




## విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు వహించాలి

**గూడూరు, మే 29, ప్రభాతవార్త**

వానాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్న రైతులు విత్తనాల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ కోరారు. ఈ మేరకు గురువారం గూడూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ పంట సాగు చేసే రైతైనా నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. లైసెన్సులు కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు విధిగా రసీదులు పొందాలని కోరారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడిని ఇచ్చే విత్తనాలను ఎంచుకోవాలని గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే వారిని ఆశ్రయించవద్దని ఇలాంటివారు కనిపిస్తే తమకు సమాచారం అందజేయాలని ఆయన కోరారు. గడ్డి మందు తట్టుకునే రకాలు అనే పేరుతో విక్రయిస్తున్న బీటీ 3 విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని, వీటిపై ప్రభుత్వం నిషేధం విధించి ఉందని తెలిపారు. ఈ విత్తనాలు విక్రయించే వారి సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు. డబ్బులు అడ్వాన్స్ గా ఇచ్చి విత్తనాలు ఖరీదు చేయవద్దని అలా ఎవరైనా బలవంత పెడితే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని రైతులు ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని వ్యవసాయ అధికారి కోరారు.



## రజితోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**కేసముద్రం, మే 29, ప్రభాతవార్త**

తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 జలవిహార్ లో జరిగే రజితోత్సవ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని మండల టీయూడబ్ల్యూజెహెచ్143 అధ్యక్షుడు ఏసల్ల సత్యనారాయణ కోరారు. ఈమేరకు గురువారం కేసముద్రంలో టీజేఎఫ్ రజితోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న టీజేఎఫ్ ను బలోపేతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. అల్లం నారాయణ నాయకత్వంలో జరుగుతున్న ఈ సభకు భారీగా కదిలి రావాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గాజుల రవి, ప్రధాన కార్యదర్శి కూన శ్రీనివాస్, కోశాధికారి పందుల రవిచంద్ర, సభ్యులు రేవంత్, వంశీకృష్ణ, కాశీనాథ్, జగన్, దామోదర్ పాల్గొన్నారు.



## విద్యారంగ ఉద్యమంలో టిపిటిఎఫ్

**గూడూరు,మే29,ప్రభాతవార్త:**

విద్యారంగ ఉద్యమంలో టిపిటిఎఫ్ ముందువరుసలో నిలబడుతూ చురుకైన పాత్ర పోషిస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఈక ఆదినారాయణ అన్నారు. సంఘం 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిపిటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. బాధ్యతగా నిలబడు-హక్కులకై కలబడు అనే నినాదంతో తమ సంఘం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఎంఈవో రవికుమార్, సంఘం పూర్వ గౌరవ అధ్యక్షులు మహబూబ్అలీ, కార్యదర్శి గండి ఉదయ్కిరణ్, సోమ రవి పాల్గొన్నారు.



# నూతన విత్తన చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## -రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



**మరిపెడ,మే29,ప్రభాతవార్త:** నూతన విత్తన చట్టాన్ని రూపొందించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1966లో ఏర్పాటు చేసిన విత్తన చట్టం అమలులో ఉందని ఇది కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉందన్నారు. ఈ చట్టంలో కొన్ని లోసుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనిని అరికట్టేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విత్తనచట్టం తీసుకొచ్చే యెచనలో భాగంగా ఏడుగురి సభ్యులతో డ్రాఫ్టింగ్ కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ రాష్ట్రంలోని రైతులతో సమావేశాలు నిర్వహించి జూన్ 30లోపు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర విత్తన చట్టం అమల్లోకి వస్తే రైతులకు నాణ్యమైన వంగడాలు అందుబాటులోకి రావడమే కాకుండా నకిలీ విత్తనాల బాధ తప్పుతుందన్నారు. అనంతరం ప్రముఖ న్యాయవాది, రైతుసంక్షేమ సంఘం సభ్యులు మేక సునిల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముసాయిదా కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సూచనలు, వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమగ్ర విత్తన చట్టంతో అన్నదాతలకు ఎంతో మేలు చేకూరుతుందని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర విత్తన చట్టం బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంతి నర్సింహరెడ్డి, ఎవో బోడ వీరాసింగ్, వెర్మారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, లక్ష్మారెడ్డి, కాలం శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ముదిరెడ్డి గోపాల్‌రెడ్డి, కుడితి వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**



ఎన్నికల ముందు ఉద్యమకారుల కోసం ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రధాన కూడలిలో వివేకనంద విగ్రహం వద్ద విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారుల జెండాతో అధికారంలోకి వచ్చిందన్నారు. అలాంటి ప్రభుత్వం హామీలు అమలు చేయక మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అలాగే ఒక ఉద్యమకారుడికి 25వేల గౌరవ వేతనం, రాజీవ్‌యువ వికాసంలో 20 శాతం నిధులు, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల ఇంచార్జి మల్లాడి వీరారెడ్డి, మండల అధ్యక్షుడు ఉప్పునూతుల లింగమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజవీరు, మండల ప్రధాన కార్యదర్శి మేడిద లక్ష్మణ్, సహాయ కార్యదర్శి శీలం రాజు, నూకల ముత్తయ్య, పరకాల కొమురయ్య, పాలకుర్తి వెంకన్న, బానోతు గణేష్ తదితరులు ఉన్నారు.

# బోడ కాకరలో అనేక ఔషధ గుణాలు

## -డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలి

## -జిల్లా హార్టికల్చర్ అధికారి జీనుగు మరియన్న

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మే29,ప్రభాతవార్త:**





బోడ కాకర(ఆగాకర)లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని ఈ పంట సాగులో అధిక దిగుబడి వస్తుందని తద్వార నికర ఆదాయం పొందవచ్చని జిల్లా హార్టికల్చర్ అధికారి జీనుగు మరియన్న అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ మార్పులు, పరిస్థితులు, ఆరోగ్యసంరక్షణ, డెంగీ, కరోనా, పలు వైరస్‌ల వలన కలిగే అనారోగ్య లక్షణాల నుండి సంరక్షణకు, రోగ నిరోధక శక్తి పెరగాలంటే అధిక పోషకాలు, ఔషధ గుణాలు ఉన్న ఆగాకర(బోడకాకర)సాగుచాలా ముఖ్యం అన్నారు. వీటిని ఏక పంటగా, అంతర పంటగా, బోర్డర్ పంటగా, టెర్రస్(మిద్దె)తోటలుగా ఇంటి ఆవరణలో పెంచుకోవచ్చన్నారు. ఒకప్పుడు ఈ తీగ జాతి పంట అటవీప్రాంతంలో సహజసిద్ధంగా పండేవని ఇటీవల కాలంలో ఈ పంటకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు ఈ పంటను చిన్నచిన్న కమతాల్లో సాగుచేసుకోవచ్చన్నారు.

**-బోడకాకర సాగుతో లాభాలు:**

-బోడ కాకర రెండు నెలల్లోనే చెతికొస్తుంది. ఆరు నెలల వరకు దిగుబడి వస్తుంది.

-సీజన్ డిమాండ్‌ను బట్టి కిలో రూ.80నుండి రూ.200వరకు ఉంటుంది.

-బోడ కాకరలో పోషకాలు, ప్రొటీన్లు మెండుగా ఉంటాయి.

-ఒక ఎకరంలో 4నుండి6నెలల్లో కనీసం రూ.4లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

రైతులు పోషకాలు కలిగిన బోడకాకర పంటను సాగుచేసి అధిక లాభాలు పొందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జీనుగు మరియన్న రైతులకు సూచించారు.

# పాపయ్యపేటలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గురువారం రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం అనుబంధ వ్యవసాయ కళాశాల వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రొఫేసర్లు, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.విద్యాదర్, సిహెచ్.అనూషల ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను రైతు స్థాయిలో ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని చేపట్టాలన్నారు. ప్రతి యేటా పంట మార్పిడి విధానం చేయడం ఎంతో మంచిదన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. అంతేగాక విరివిగా పురుగుల మందులు వాడటం, మోతాదుకు మించి పిచికారి చేయడం మంచిది కాదన్నారు. అలాగే ఇందులో పాల్గొన్న వరంగల్ ఏడిఎ డా.దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ స్వల్పకాలిక వరి వంగడాలను జనవరి లోపు వేయాలన్నారు. అలాగే పంట కోసాక కాల్చివేయడంతో ఎన్నో నష్టాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్‌గోపాల్‌రెడ్డి, ఎంపివో శ్రీధర్‌రాజు, ఎఇవోలు తిరుపతి, గ్రామ రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట సొసైటి చైర్మన్‌గా వంశీ

**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**



చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చింతకింది వంశీ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే చైర్మన్‌గా పనిచేసిన ముద్దసాని సత్యనారాయణరెడ్డి గుండెపోటుతో చనిపోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వంశీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు వంశీ సొసైటికి వైస్ చైర్మన్‌గా కొనసాగారు. కాగా చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన పాలకవర్గానికి జిల్లా సహకార సంఘం అధికారులకు వంశీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సత్యనారాయణరెడ్డి మృతికి గాను సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాలకవర్గం సహకారంతో సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, జున్నుతుల రమాదేవి, బానోతు పూల్‌సింగ్, ఎడ్ల మంజుల, బానోతు పూల్‌శంకర్, గూళ్ల కవిత, ఇస్లావత్ గోపి, మంచాల సరిత, సొసైటి సీఈవో చిట్టె రవి తదితరులు ఉన్నారు. +

# ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి


**దుగ్గొండి, మే 29, ప్రభాతవార్త**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ సుకినే రాజేశ్వర్ రావు అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆర్డర్‌తో డిసిఓ ఉత్తర్వుల మేరకు నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఐసి పర్సన్ ఇన్చార్జ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఎరువులను అందించే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులకు క్రాస్ లోన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. సహకార సంఘం గతంలో సి గ్రేడ్ ఉన్న సంఘాన్ని ఏ గ్రేడ్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. డైరెక్టర్లు రైతుల సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఉత్తర్వులు జారీ చేసిన డిసిఓ జిల్లా సహకార అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సుకినె రాజేశ్వర్ రావు బాధ్యతలు చేపట్టారు. శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వడ్డెపల్లి చంద్రమౌళి, మాజీ సొసైటీ చైర్మన్ గుడిపెల్లి జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, శివాజీ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బోరాల లింగయ్య, తిమ్మంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు దొనపాటి జనార్ధన్ రెడ్డి, నాచినపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నర్ర రంగారెడ్డి, అభినందనలు తెలిపారు. సొసైటీ డైరెక్టర్లు నల్ల శ్యాంసుందర్ రెడ్డి, గోసంగి పురుషోత్తం, మెరుగు రాజు, తుమ్మనపల్లి సదానందం, హన్మకొండ లలితా బాబు, సాంబయ్య, సూరావు సంజీవరావు, ముకిడే ప్రభాకర్, నరహరి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**నెక్కొండ, మే 29, ప్రభాతవార్త**



నెక్కొండం మండలం అప్పలరావుపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాలి సుధన్ సింగ్ కుమారుడు పవన్-అఖిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ యాసం బాలకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు గుద్దేటి దామోదర్, నాయకులు బిర్రు భిక్షపతి, తాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలను మరిచిన పాలకులు

**దుగ్గొండి, మే 29, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారని మెపా తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పుటి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మెపా సమావేశం జరిగింది. ఏ ప్రభుత్వమైనా ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారన్నారు. ముదిరాజ్‌ల రిజర్వేషన్ హామీని మరిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మెపా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, పొన్నం ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు సంకెల స్వామి, దండు తిరుపతి, జెటబోయిన రాజేందర్, ముత్యం భూమయ్య, పొన్నం కుమార్, పొన్నం సదానందం, కిషోర్, చింతకాయల శంకర్, పొన్నం వేణు, పొన్నం అశోక్, రాజు, శానబోయిన శివ, పొన్నం నాగరాజు, కూస మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.